# 3

# అబద్ధ బోధకులు

# (2:1-22)

మొదటి అధ్యాయంలో పేతురిచ్చిన ఆదేశములు పేతురు పాఠకులకు కష్టములు కలిగించుచుండిన అబద్ధ బోధకులు నుద్దేశించి సంబోధింపబడినవైనట్లయితే, అది పరిశీలనకును అవగాహనమకును క్లిష్టమైన విషయమై యుండింది. ఆయన మాటలు సంఘములు ఎదుర్కొనుచుండిన సమస్యలతో వ్యవహరించుచుండినవై యున్నవని తెలిసే పేతురు తన మాటలను ఎంపికచేసికొని యుంటాడు, కాని తన పాఠకులు ఆయన బోధలను ఆయనను వ్యతిరేకించుచుండిన వారి బోధలతో పోల్చుకొనుచు, భేదములను గమనించవలసిన విషయాన్ని ఆయన వారికే వదిలిపెట్టాడు. ఈ సందర్భంలోని సూక్ష్మమును ఆయన పక్కనబెట్టేసాడు. క్రైస్తవ సిద్ధాంతములోని ప్రధానాంశములకే బెదిరింపై యుండిన అబద్ధ బోధకులు సంఘములలో ఉండిరి. అబద్ధ బోధకుల గూర్చిన ఇచ్చిటి వర్ణన యూదా పత్రికలో ఉన్నటువంటిదే అయియున్నది. మూల గ్రంథ పాఠంలో అవి అగుపించుచుండు కొలది భాషలో గల పోలికలను మనము గమనించగలము.

### అబద్ధ బోధకుల గూర్చిన హెచ్చరిక (2:1-3)

**1మరియు అబద్ధప్రవక్తలు ప్రజలలో ఉండిరి. అటువలెనే మీలోను అబద్ధబోధకులుందురు;**
**వీరు తమ్మునుకొనిన ప్రభువునుకూడ విసర్జించుచు, తమకుతామ శీఘ్రముగా నాశనమ**
**కలుగజేసికొనుచు, నాశనకరమగు భిన్నాభిప్రాయములను రహస్యముగా బోధించుదురు.**
**2మరియు అనేకులు వారి పోకిరిచేష్టలను అనుసరించి నడుతురు; వీరినిబట్టి సత్యమార్గము**
**దూషింపబడును. 3వారు అధిక లోభులై, కల్పనావాక్యములు చెప్పుచు, మీవలన లాభము**
**సంపాదించుకొందురు; వారికి పూర్వము నుండి విధింపబడిన తీర్పు ఆలస్యము చేయదు,**
**వారి నాశనము కునిరి నిద్రపోదు.**

**వచనము 1.** మొదటి అధ్యాయం ముగింపునకును రెండవ అధ్యాయం మొదలగుటకును మధ్య నిశితమయిన అంతరాయము లేదు. దేవుడు ఇశ్రాయేలు ప్రజల మధ్యకు ప్రవక్తలను పంపించాడు. "పరిశుద్ధాత్మ వలన ప్రేరేపింపబడినవారై" (1:21), వారు దేవుని సందేశమును పలికారు మరియు వ్రాసారు, కాని దేవుని నుంచి వారు పొందిన సందేశము వారు కలిగియున్నారని సాధికారపూర్వకంగా చెప్పుకొనుచుండినవారు స్వప్రయోజకులై యుండిరని ఇశ్రాయేలీయులు తెలుసుకున్నారు. దేవుని ప్రవక్తలు ఆయన మాటలను ప్రకటించుచుండిన అదే సమయంలో, **అబద్ధ ప్రవక్తలు ప్రజలలో ఉండిరనే** విషయాన్ని పేతురు గుర్తిస్తున్నాడు. ప్రత్యేకంగా యిర్మీయా మరియు యెహెజ్కేలు "అబద్ధ ప్రవక్తలతో" ప్రయాసపడ్డారు. యిర్మీయా ఇలా హెచ్చరించాడు, "మీకు ప్రవచనములు ప్రకటించు ప్రవక్తల మాటలను

ఆలకింపకుడి. వారు మిమ్మును భ్రమపెట్టుదురు; ... యెహోవా ఆజ్ఞనుబట్టి మాటలాడక, తమకు తోచిన దర్శనమునుబట్టి పలుకుదురు" (యిర్మీయా 23:16–17).

"అబద్ధ ప్రవక్తలు ఇశ్రాయేలు ప్రజలలో ఉండిరి" గనుక, అటువలెనే పేతురు పాఠకుల **మధ్య అబద్ధ బోధకులుండుట** కూడ ఆశ్చర్యపడాల్సిన విషయం కాదు. "అబద్ధ ప్రవక్తకును" "అబద్ధ బోధకునికిని" మధ్య గల తేడా స్పష్టంగా లేదు. బహుశా "ప్రవక్త" అనే మాటకు ముందు "అబద్ధ" అనే మాట వచ్చుచున్నప్పటికిని అపొస్తలుడు తన విరోధులను "ప్రవక్త" అనే మాటతో గౌరవార్హులను చేయనాశించి యుండకపోవచ్చు. ఈ సందర్భంలో ప్రాముఖ్యమైన రెండు విషయాలను గమనించాల్సి ఉన్నది. మొదటిది, తరచుగా సంఘము ఎదుర్కొను కష్టతరమైన పోరాటాలు దాని లోలోపలి సభ్యుల నుంచే పుట్టుచున్నవి. పౌలు పత్రికలు విలక్షణముగా సౌవార్తీకరణము, సమావేశాల్లో జరుగుచుండు విషయాలు, లేదా పరోపకార పనుల సహకారము, మొదలగు ముఖ్యమైన విషయాల గూర్చి బహు తక్కువగా సెలవిచ్చుచున్నవి. దానికి బదులుగా, ఆయన పత్రికలు రెండు విషయాలపై తమ దృష్టిని కేంద్రీకరిస్తున్నట్లు తెలుస్తుంది: ఒకటి, క్రైస్తవ విశ్వాసమునకు సంబంధించిన గొప్ప సిద్ధాంతములు రెండవది, అతని విరోధులు ఈ సిద్ధాంతములకు వ్యతిరేకంగా విసరుచున్న సవాళ్లు. క్రైస్తవ సిద్ధాంతములు మరియు ఆచరణల నిజాయితీని నిర్వహించుటలో ఎన్నటికినీ అంతముకాని పోరాటమును సంఘము ఎదుర్కొనుచున్నది. "అబద్ధ బోధకుల" ఉనికి లేదా క్రీస్తు నామము ధరించగోరు దుర్నీతిపరులైనవారి గూర్చి వారు తమ చేతులు పిసుకుకొనుచు ప్రలాపించుట క్రైస్తవులకు ఏ మేలును చేయదు. ఆంగ్లేయులు చెప్పుచుండునట్లు, విశ్వాసులు "పనికి సిద్ధం కావాలి" మరియు సత్యమును ఉపదేశించుట మరియు ప్రబోధించుట కొనసాగించబడాలి.

రెండవది, క్రైస్తవుల ఆదర్శములు వారిని తమ స్వప్రయోజనము కొరకు కొల్లగట్టగోరు వారి దృష్టిలో ప్రత్యేకించి అనువైన దుర్బలులనుగా చేయును. ప్రభువు అనుచరులు మంచివారై యుండవలెనని, ఇతరుల శ్రేయస్సును కోరవలెనని, తమ్మును తాము పరీక్షించుకొనవలెనని, పరదేశులను మరియు స్నేహితులను ఒకే విధంగా దయతోను మర్యాదపూర్వకంగాను పరామర్శించవలెనని ఆయన వారికి ఉపదేశించాడు. సంఘము ఆరంభమైన తొలి రోజుల నుంచే, లేని జ్ఞానము మరియు కోశలము వారికి ఉన్నట్లు నటిస్తూ క్రైస్తవుల నమ్మకము మరియు పరోపకారిత బుద్ధిని కొల్లగొట్టుచుండినవారు ఉంటున్నారు.[1] వారు కొల్లగొట్టబడుచున్నారని సందేహించినప్పటికిని, డబ్బు మాత్రమే అసలు విషయమైనప్పుడు, శిష్యులు ఉదారత విషయంలో పొరపాటుపడవచ్చు.[2] ఏదియేమైనా, ప్రజలు సంఘమునకు దాని మంచితనమును దానికి బలవంతాన రుద్దడానికి ఇతర మార్గాలున్నాయి. వ్యక్తిగత అధికారమును కోరుచుండువారు లేదా బైబిలు బోధలను వారి వ్యక్తిగత సిద్ధాంతములు అంగీకరించనివారు శిష్యులలోనికి అక్రమంగా చొరబడవచ్చు. ఆయన ప్రజలైనవారు ఒకరి యెడల మరొకరు కలిగియుండు ప్రేమనుబట్టి గుర్తింపబడుదురని యేసు సెలవిచ్చాడు (యోహాను 13:35). విశ్వాసులు ఈ ఉత్తరువును పాటించడానికి పాటుపడుదురు. ఈ హేతువు చేత, "మేము క్రీస్తు యెడల విశ్వాస్యతగలవారమై యున్నామని" చెప్పుకొనినను వారి నోటి మాటలు మరియు ప్రవర్తన ప్రభువును ఒప్పుకొననివారికి విరోధంగా వారు నిలువబడాల్సి వచ్చినప్పుడు అది కష్టతరమైనదై యుంటుంది.

పేతురు రెండవ పత్రికలోని “అబద్ధ బోధకులు” ఎందుకు బెదరించుచుండిరో, పేతురు వారికి ఎందుకింత తీవ్రమైన వ్యతిరేకియై యున్నాడో కాని, వారు వాస్తవంగా బోధించుచుండిన బోధ ఏమిటో ఎక్కువగా తెలియజెప్పకపోవుటకు గల కారణమును మేము తెలిసికొనగోరుచున్నాము. అయితే వారు **నాశనకరమగు భిన్నాభిప్రాయములను రహస్యముగా బోధించుటకు** మోసకరమైన, రహస్యమైన సాధనోపాయములను సద్వినియెగాము చేసుతున్నారని చెప్పుచున్నాడు. నాశనకరమగు భిన్నాభిప్రాయము విభజించునటువంటిదై యున్నది మరియు అబద్ధ బోధ క్రైస్తవ విశ్వాసమును బలహీనపర్చునదై యున్నది. ఒక విధంగా, “నాశనకరమగు భిన్నాభిప్రాయములు” అనవసరం. నాశనకరమగు భిన్నాభిప్రాయము స్వతఃస్సిద్ధంగానే నాశనకరమైనదై యున్నది. అది సంఘమునకు మరియు సంఘము దానిని క్రీస్తు సువర్తమానముతో చేరవలెనని ఆశిస్తున్న లోకమునకు నాశనకరమైనదై యున్నది.

పేతురు ఎదుర్కొనుచుండిన “అబద్ధ బోధకుల” నాశనకరమగు సిద్ధాంతములు ప్రత్యేంగా చాలా బాధాకరమైనవై యుండినవి. వీరు **తమ్మును కొనిన ప్రభువును కూడ విసర్జించునంత వరకు** వెళ్లారు. అయితే ఎటువంటి అవగాహన చొప్పున వారు ఆయనను విసర్జించారు? “ఈయన నా ప్రియ కుమారుడని” దేవుని నోట నుంచి వినిపించిన స్వరంతో రూపాంతర సమయంలోని సంఘటనలు పరాకాష్ఠకు చేరాయని అపొస్తలుడు మొదటి అధ్యాయంలో రూఢీపర్చుచున్నాడు. యేసు యొక్క కుమారత్వము, మరియు తత్ఫలితమైన ఆయన దేవత్వము, ఇప్పుడొక సమస్యగా మారినట్లు అగుపిస్తుంది. పేతురుకైతే, క్రీస్తు యొక్క దేవత్వము నిర్వివాదాంశమై యున్నది. కాబట్టి “అబద్ధ బోధకులు” ప్రభువు యొక్క సంపూర్ణ దేవత్వమును, లేదా బహుశా సంపూర్ణ మానవత్వమును అంగీకరించలేదని చెప్పుకొనడం ఉచిచలేదా బహుశా సంపూర్ణ మానవత్వమును అంగీకరించలేదని చెప్పుకొనడం ఉచితమవుతుంది; కాని అంతకు మించి మనము ఎక్కువగా చెప్పుకొనలేము.

మన జిజ్ఞాస ఆసక్తిని రేకెత్తిస్తుంది. “అబద్ధ బోధకులు” యేసు దేవత్వమును కాదన్నట్లయితే, ఆయన ఏమై లేదా ఎవరై యున్నాడని వారు నమ్మినట్టు? వివేకవంతుడైన ఒక ఉపదేశకుడని నమ్మారా? అన్ని రీతుల్లో కాదు కాని ఏవో కొన్ని విషయాల్లో దేవత్వము గల దేవదూతలకు సంబంధించినవాడై యుండెనని నమ్మారా? పేతురు స్పష్టంగా చెప్పలేదు. అపొస్తలునికైతే, క్రీస్తు దేవత్వమును కాదనుట అనగా ఆయన “వారిని కొనలేదని” చెప్పడమే. పేతురు రెండవ పత్రికలో యేసు మరణమును సూచించు రిఫరెన్సు ఇదొక్కటే అయియుండుట ఆసక్తికరమైన విషయమై యున్నది, అది కూడ పరోక్ష ప్రస్తావనయై యున్నది. అట్లయినను, ప్రభువు వారిని కొనిన విషయాన్ని పేతురు పేర్కొనుచున్నందున క్రీస్తు రక్తము యొక్క విమోచనాత్మక శక్తి సమస్యయై యున్నది. ఆయన వారిని తన సర్వక్తమిచ్చి సంపాది ంచాడు. విమోచన లేద కొనుట (*agorazō*) గూర్చి ఇచ్చుట ప్రయోగింపబడిన ఇదే క్రియాపదము ఇదే రీతిగా 6:20 మరియు 7:23లో ప్రయోగింపబడింది. ఈ రెండు సందర్భములలోను, “కొనుట” సుస్పష్టంగా యేసు సిలువ మీద చిందించిన రక్తమునకు సంబంధించినదై యున్నది. పేతురు రెండవ పత్రికలో యేసు పునఃరుత్థానమును గూర్చిన ప్రస్తావన లేదు, కాని పరిపాలించుచున్నవాడు పునరుత్థానుడైన ప్రభువు అయియున్నాడు. “అబద్ధ బోధకులు” బహుశా యేసు దేవుని కుడిపార్శ్వమును కూర్చుండి యేలుటను కాదని

యుందురు.

కొనుట మరియు విమోచించుట సన్నిహిత సంబంధముగల అభిప్రాయములై యున్నవి. యేసు, దేవుని ప్రియ కుమారుడుగా ప్రజలను వారి పాపముల నుంచి విమోచించగలిగాడు. "అబద్ధ బోధకులు" క్రీస్తు దేవత్వమును ఒప్పుకొననప్పుడు, వారిని కొనుటకు ఆయనకుగల శక్తిని కూడ ఒప్పుకొనలేదని స్పష్టమవుతుంది. క్రైస్తవ సిద్ధాంతములోని ప్రధానాంశమును గూర్చిన ఒప్పుకోలును వారు అంగీకరించలేదు, గనుక "అబద్ధ బోధకులు" **తమకుతామే శీఘ్రముగా నాశనము కలుగజేసికొనుచుండిరి**. వారి బోధలను పేతురు అదివరకే "నాశనకరమగు" బోధలు అని చెప్పాడు.[3] ఇటువంటి ఉపదేశములు ఇతరులను పాడుచేస్తాయి మరియు వాటిని సమర్థింతువారిని నాశనము చేస్తాయి. పేతురు పాఠకులు "అబద్ధ బోధకులను" అనుసరించినట్లయితే, వారు సహితం తమకు తామే "శీఘ్రముగా నాశనము కలుగజేసికొందురనేది" దాని ధ్వనింపై యున్నది.

**వచనము 2.** "అబద్ధ బోధకులు" స్వభావము గూర్చిన సాధారణ వర్ణన, వారి సిద్ధాంతముల యెడల తక్కువ సావధానత చూపింపబడినప్పటికిని, పేతురు తన పత్రికను రాయడం కొనసాగిస్తుండగా బయటపడుతుంది. ప్రజలు తాము వినే సత్యము సామాన్యంగా అట్టి సత్యమును ప్రకటంచు వాని స్వభావమును ఆధారం చేసుకొని అంచనావేస్తారని అపొస్తలుడు అర్థంచేసుకున్నాడు. ఈ హేతువునుబట్టియే పేతురు తన పరిచయ ప్రమాణములను మొదటి అధ్యాయంలోనే సుస్థిరపర్చుకున్నాడు, అతనిని వ్యతిరేకించుచుండినవారి వక్ర స్వభావమును బయటపెట్టాడు. వారు పోకిరి చేష్టలను అనుసరించుట మాత్రమే కాదు, కాని 2:18 ప్రకారం ఏదో ఒక సిద్ధాంతపరమైన విషయాన్ని లేదా ప్రతిపాదనమును ఆధారంగా చేసికొని శరీర సంబంధమైన దురాశలుగలవారై తప్పుమార్గమందు నడుచుటను సమర్థించడానికి వారు ప్రయత్నించారని అగుపిస్తుంది. ఆశానిగ్రహమును అభ్యసించుట కంటె ఆ యా దురాశలలో అతిలాలసత్వమును కలిగియుండుట సులభం. వారి పోకిరి చేష్టలను **అనేకులు అనుసరించి నడుచుకొనుటను** అర్థం చేసుకొనటం అంత కష్టతరం కాదు.

సంఘములో దుర్నీతి సహింపబడినప్పుడు, ముఖ్యంగా తాము బోధకులై యున్నారని సాధికారంతో చెప్పుకొనువారి చేత అది అభ్యసింపబడినప్పుడు, తద్వారా కలిగే నష్టం బోధకులకు మాత్రమే పరిమితమైనదై యుండదు. సంఘమంతా బాధననుభవిస్తుంది. ప్రభువు తానే శ్రమనొందును. **వీరినిబట్టి సత్యమార్గము దూషింపబడును.** సిద్ధాంతములను మరియు క్రైస్తవులు అనుసరించుచుండిన జీవిత విధానములను "సత్య మార్గము" అని పిలుచుటకు పేతురు ఏమాత్రమును వెనుకంజ వేయలేదు. తన పాఠకులు "సత్యమందు స్థిరపరచబడియున్నారని" అంతకు మునుపు సాధికారంతో పలికాడు (1:12). మామూలుగా "సత్యము" అని వ్రాయకుండా పేతురు "సత్య మార్గము" అని వ్రాయడంలో ఏదైనా ఒక హేతువుంటుందా, లేక అది రచనా శైలికి సంబంధిచిన భిన్నత్వం మాత్రమే అయియుంటుందా? రెండవ విషయం నిజమై యుండవచ్చు. అట్లయినను, సత్యమును ఏదో ఒక ఊహామాత్రమైన విషయంగా దాని విలువను తగ్గించకూడదని "మార్గము" సూచిస్తున్నది. అది ధృవీకరింపబడవలసిన సిద్ధాంతముల సముదాయమును మించినదై యున్నది; అది మనము పయనించాల్సివున్న ఒక బాటయై యున్నది. క్రీస్తును ఒప్పుకొనుట "దేవుని మార్గములో" (అపొస్తలుల కార్యము 18:26), "శాంతి మార్గములో" (రోమీయులకు

3:17; NIV), "వనూతనమైన మరియు జీవముగల మార్గములో" (హెబ్రీయులకు 10:19-20), "నీతి మార్గములో" (2 పేతురు 2:21) ఉండుటయై యున్నది.

విశ్వాసుల బోధలు మరియు ఆచరణలు వారిని ఒక ప్రజగా కలిపి కట్టును. క్రీస్తునందుండుట అవస్యముగా ఆయన శరీరమందుండుటయై యున్నది. శరీరములోని ఏ ఒక్క అవయవం భాదపడినా, అవయమున్నీ బాధపడును. ఇతరులను నాశనము చేయుచు వారిని కిచపరచు అతిలాలసత్వమునకు సంబంధించిన ఆహ్లాదములను ఆయన నామము ధరించినవారు లొంగిపోయినప్పుడు, సంఘము దూషింపబడును, గనుక ప్రక్రియలో ప్రభువు తానే దూషింపబడును.

క్రీస్తు శరీరము అన్యమతారాధికుల ప్రపంచం చేత అబద్ధముగా దూషింపబడుట ఆశింపబడని అంశమేమీ కాదు. లోకము ఒకరి నుంచి మరొకరు ఇష్టపూర్వకంగా ఓర్చుకొను ప్రవర్తననుబట్టి క్రైస్తవులు దూషింపబడుట వింతైన విషయమై యున్నది. క్రైస్తవులు ప్రామాణికమైన పరిశుద్ధ జీవితం జీవించవలెనని క్రీస్తునంగీకరించనివారు సహితం ఆశిస్తారు. క్రీస్తునంగీకరించనివారు అబద్ధ బోధకులు అద్దుచుండు అదే రంగును సంఘమంతటికి కూడ పూయడానికి ఉన్ముఖులై యుందురనే విషయాన్ని క్రైస్తవులు ఎరిగినవారై యుండవలెను. దైవభక్తిలేనివారు సంఘములోని అత్యంత బలహీనులైన సభ్యుల ఆధారంగా దానికి ఎడతెగకుండా తీర్పుతీర్చుచుందురు.

క్రైస్తవ బోధల విషయంలో రాజీపడుచుండినవారి స్వభావము మరియు విధానముల గూర్చి అపొస్తలుడు చేయుచుండిన తీవ్రమైన దాడుల వివరాలను చదువరి శ్రమిస్తూ చదువుచుండగా ఈ పత్రికలోని రెండవ అధ్యాయం అలసట కలిగించేదయ్యే ఉన్ముఖతగలదై యున్నది. ఎంతైనా రెండవ అధ్యాయం కొంత అసౌకర్యంగాను చదువడానికి విసుగుపుట్టించేదిగాను ఉంటుంది. ఏదియేమైనా, క్రొత్త నిబంధనలో మనకు అగుపించు అత్యంత ఆచరణాత్మకమైన విషయాల నడుమ అపొస్తలుని మందలింపులుండుటలో అర్థమున్నదనే విషయాన్ని మనము గమనించకుండా ఉండకూడదు. మొత్తంమీద పేతురు స్పష్టం చేస్తున్న విషయమేమనగా, అబద్ధ బోధకులను సహించ కూడదు. వారిని సంఘంలోనికి అక్రమంగా చొరవడనీయ కూడదు మరియు చొరబడిన మీదట సంఘ జీవిత విధానమును మరియు దాని ఉపదేశములను క్షీణింపజేయకూడదు. క్రీస్తు పేరిట క్రైస్తవ బోధల విషయంలో రాజీపడువారు ఉన్నంత వరకు, క్రైస్తవ జనులను కొల్లగొట్టువారు ఉన్నంత వరకు, సంఘము దానికవసరమైన మార్గనిర్దేశక సూత్రములను పేతురు రెండవ పత్రికలో కనుగొనగలదు. ఈ పత్రికలో చర్చింపబడిన విషయాలు ప్రస్తుత పరిస్థితులను పొంతనలేనివేమీ కావు; అవి ఇంకా గతింతనూ లేదు.

**వచనము 3.** "పోకిరి చేష్టలకు" అప్పగించుకొన్నవారై, సంఘంలో కలత కలిగించుచుండినవారు **లోభము** చేత నెట్టబడుచుండిరి. వారి లక్ష్యములను సాధించుట కోసం వారు తెలివితో కూడిన మరియు మోసకరమైన ఉపకరణములను ఉపయోగించుటలో గొప్పవారేమీ కారు. **కల్పనావాక్యములు చెప్పుచు మీ వలన లాభము సంపాదించుకొందురు** అంటూ పేతురు హెచ్చరిస్తున్నాడు. అబద్ధ బోధకుల గూర్చి పేతురు ఇదివరకే మూడు విషయాలు తెలియజేప్పాడు: (1) వారు ప్రభువును విసర్జించారు. (2) పోకిరి చేష్టలకు తమునుతాము అప్పగించుకున్నారు. (3) లోభము చేత నెట్టబడుచున్నారు. లేని

జ్ఞానము మరియు కౌశలము ఉన్నట్లు నటించేవారు వారి స్వలాభం కోసం మానవుల అవసరములను మరియు వారి శీల దౌర్భల్యములను ఆ సరగా చేసుకుంటారు. ఎక్కడ చూచినా ప్రజలు కొల్లగటల్లబడుచున్నారు. వారు గొప్ప వైద్యులై యున్నట్టు లేదా వారి యొద్ద ఏదో అద్భుతములు చేసే ఔషధం ఉన్నట్టు నటించుట ద్వారా కొందరు శారీరక ఆరోగ్య సంబంధమైన కోరికలను కొల్లగొట్టుదురు. లోభము చేత ప్రోత్సాహింపబడువారు మతముతో లాభసాటియైన వ్యాపారం చేయుట చూచినప్పుడు విశ్వాసులు అబ్బురపడాల్సిన అవసరం లేదు. వారు నైతిక నిర్బంధముల నుంచి లభించు స్వేచ్ఛకు సంబంధించిన వాగ్దానమును భావోద్రేక ఉత్తేజముతో జోడించుట ద్వారా, ఇటువంటి విషయాలలో ఇష్టపూర్వకముగా నుండు శ్రోతలను అబద్ధ బోధకులు సులభంగా కనుగొనగలుగుచున్నారు.

అబద్ధ బోధకులు “తమకుతామే శీఘ్రముగా నాశనము కలుగజేసికొనుచుండిరని” పేతురు ఇదివరకే చెప్పాడు. ఇంకా కొంచెం ఎక్కువగా నొక్కివక్కాణిస్తూ, **వారికి పూర్వము నుండి విధింపబడిన తీర్పు ఆలస్యము చేయదు, వారి నాశనము కునికి నిద్రపోదు** అని కూడ చెప్పుచున్నాడు. అపొస్తలుడు “తీర్పు” మరియు “నాశనము”నకు మానవ గుణములను అంటగట్టుచూ వాటిని చేతనత్వమును ఆరోపిస్తున్నాడు. గ్రీకులైతే ఇట్టి వ్యక్తిత్వారోపణమును విగ్రహారాధన చేయునంత గంభీరంగా పరిగణించారు. *Erōs* అనేది అతిలాలసత్వంతో కూడిన శారీరక ప్రేమ మాత్రమే అయియుండలేదు, కాని ఇతరులలో ప్రేమను రగులించునట్లు, పరిహాసమాడే యౌవన దేవతకు, ఆఫ్రొదితు యొక్క కుమారునికి, ఇదొక నామమై యుండింది. అదే విధంగా, ఆరోగ్యమునిచ్చు అస్క్లెపియస్ దేవత యొక్క సహచారిణి కొన్ని పర్యాయములు తగినట్టుగా ఆరోగ్యము (*Hugieia*) అని పిలువబడింది.

పేతురుకైతే, వ్యక్తిత్వారోపణము అర్థాలంకారము మాత్రమే, ఏదైనా ఒక ప్రకటన చేయుటలో నాటకీయమైన విధానం మాత్రమే అయియుండింది. కల్పాంతకాల శాస్త్ర సంబంధమైన యుగంలో (*ekpalai*) అబద్ధ బోధకుల వంటి వారు తీర్పు తీర్చబడి నాశనము చేయబడుదురనేది యుగ యుగాలుగా దేవుని చిత్తమై యుండింది. “అబద్ధ బోధకుల అదృష్టం గూర్చి పొరపాటు చేయవద్దని” పేతురు తన పాఠకులరు హామీ ఇచ్చాడు. కొనసాగుచుండు ప్రక్రియలో దేవుని సంకల్పములు నెరవేరుచుండును. ఆయన లోకంలో చురుకుగా పనిచేయుచున్నాడు. తీర్పు “కునుకదు” సరికదా, “నిద్రపోదు.” దీని తరువాతి వచనములలో, దేవుని తీర్పు ఫలసిద్ధి నొందిన సంఘటనలతో పేతురు సంబంధాన్ని స్థాపిస్తున్నాడు. 3:9లో వలెనే, దేవుని ఓరిమిని ఉదాసీనతగా లేదా నిస్సహాయతగా పరిగణించువారు, గతించిన యుగాల్లో లోకముపై ఆయన తీర్చిన తీర్పు గూర్చి ఆలోచన చేయవలెనని వారిని పేతురు బతిమాలుతున్నాడు.

### దేవుని తీర్పును గూర్చిన నిశ్చయత (2:4–10)

**[4]దేవదూతల పాపము చేసినప్పుడు దేవుడు వారిని విడిచిపెట్టక, పాతాళలోక మందలి కటిక చీకటిగల బిలములలోనికి త్రోసి, తీర్పుకు కావలిలో ఉంచబడుటకు వారిని అప్పగించెను. [5]మరియు ఆయన పూర్వకాలమందున్న లోకమును విడిచిపెట్టక, భక్తిహీనుల సమూహముమీదికి జలప్రళయమును రప్పించినప్పుడు, నీతిని ప్రకటించిన**

**నోవాహును మరి యేడుగురిని కాపాడెను. [6]మరియు ఆయన సొదొమ గొమొఱ్ఱాలను పట్టణములను భస్మముచేసి, ముందుకు భక్తిహీనులగువారిని వాటిని దృష్టాంతముగా ఉంచుటకై వాటికి నాశనము విధించి, [7]దుర్మార్గుల కామ వికారయుక్తమైన నడవడిచేత బహు బాధపడిన నీతిమంతుడగు లోతును తప్పించెను. [8]ఆ నీతిమంతుడు వారి మధ్యను కాపురముండి, తాను చూచినవాటినిబట్టియు వినినవాటినిబట్టియు, వారి అక్రమమైన క్రియల విషయములో దినదినము నీతిగల తన మనస్సును నొప్పించుకొనుచు వచ్చెను. [9-10]భక్తులను శోధనలోనుండి తప్పించుటకును, దుర్నీతిపరులను ముఖ్యముగా మలినమైన దురాశకలిగి శరీరానుసారముగా నడుచుకొనుచు, ప్రభుత్వమును నిరాకరించుచు, శిక్షలో ఉంచబడినవారిని తీర్పుదినమువరకు కావలిలో ఉంచుటకును, ప్రభువు సమర్థుడు. వీరు తెగువగలవారును స్వేచ్ఛాపరులునై మహాత్ములను దూషింప నెరువకయున్నారు.**

సుదీర్ఘముగా నున్న ఈ గ్రీకు వాక్యము ఎన్నటికీ సరైన ముగింపునకు రావడం లేదు. పేతురు తన సావధానమును అబద్ధ బోధకుల గూర్చిన మరిన్ని వర్ణనల వైపునకు మళ్లించుచుండగా అది 10వ వచనంలో ముగియుచున్నది. షరతులతో కూడిన వాక్యముల పరంపరలతో, గతములో తీర్పు తీర్చిన అదే దేవుడు మరొక పర్యాయం తీర్పు తీర్చడానికి సంపూర్ణంగా సమర్థవంతమైనవాడై యున్నాడని అపొస్తలుడు తర్కిస్తున్నాడు. యూదా పత్రికలోని సమానాంతరములు ఇచ్చట విదితంగా గోచరిస్తున్నాయి. దేవుడు దేవదూతలను విడిచిపెట్టనట్లయితే, ఆయన నోవాహు ప్రపంచమును విడిచిపెట్టినట్లయితే, ఆయన సొదొమ గొమొఱ్ఱాలను విడిచిపెట్టినట్లయితే ... ఇలా చెప్పుకుంటూ వెళ్తే ఈ వాక్యము పెరుగుతూనే వుంటుంది, గనుక "అలాంటప్పుడు ఆయన అబద్ధ బోధకులను కూడ విడిచిపెట్టడు. వారికి కూడ తీర్పు తీర్చబడుతుంది." సంబంధిత ధ్వనింపు చాలినంత స్పష్టమైనదై యుండినప్పటికిని, పేతురు ఈ విషయాన్ని ఎన్నడును డొంకతిరుగుడుగా చెప్పలేదు. కొన్ని అనువాదములు 9వ వచన ఆరంభంలో "అప్పుడు" అని కలుపుచూ వాక్యమును పూర్తి చేయడానికి ప్రయత్నించుచున్నవి, కాని ఇట్టి ప్రయత్నం కృత్రిమమైనదే.

**వచనము 4.** ఈ వచనము ఆధారంగా **దేవదూతల** విషయమై ఏదైన ఒక సిద్ధాంతమును సిద్ధంచేసికొనుట గూర్చి, సాతాను ఆరంభమునకు సంబంధించిన సిద్ధాంతము విషయమై ఏమియు చెప్పకుండుట గూర్చి, చదువరులు తగు జాగ్రత్తపరులై యుండవలెను. దేవదూతలు అప్రధానమైనవారై యున్నారు; అసలు అంశం దేవుని తీర్పై యున్నది. దేవదూతలు దేవునికిని మానవులకును మధ్య ఎటువంటి విధానంలో పనులు చేస్తుంటారో అనే వేదాంతశాస్త్రమును పేతురు ఏమియు తెలియజెప్పడం లేదు. వారి సృష్టి గూర్చి, సరికదా వారి తీర్పునకు హేతువైన పాపములేమై యున్నాయో కూడ ఏమియు చెప్పడం లేదు. మహా అయితే దేవదూతల గూర్చి పేర్కొనబడుట, చదువరి దేవదూతల గూర్చి ప్రశ్నించడానికి ఒక ఆహ్వానంగా పనికివస్తుందని మాత్రం మనము చెప్పుకొనవచ్చు.

దేవదూతలు, దయ్యములు, మరియు సాతాను మొ॥ బైబిలులోని మెదడుకు మేతగా నుండు విషయాలై యున్నవని మనము ఒప్పుకొనవలసి యున్నది. హెబ్రీ పదము *malʾ ak* మరియు గ్రీకు పదము *angelos* ఉత్పత్తివిషయకమైన పదములై యుండి "వార్తాహరుడు" అనే అర్థమినిచ్చుచున్నవి. ఆ యా సందర్భములలో దేవుడు మానవుల యొద్దకు వార్తాహరులను

పంపించాడు. కొందరు దేవదూతలకు పేర్లు కూడ పెట్టబడి యున్నవి: మిఖాయేలు మరియు గబ్రియేలు. ఇంతకుమించి ఎక్కువ చెప్పడానికి లేదు. ఏదియేమైనా, అది సంబంధిత విషయం గూర్చి ఊహాజనకంగా యింకా ఎక్కువగా చెప్పుకొనుటకు ఉన్ముఖత గల ప్రజల గల ప్రజల మనస్సులను ఎన్నడునూ ఆపుజేయదు. యోబు మరియు కొన్ని కీర్తనలు పరలోకమందలి పరిషత్తును సూచించునప్పుడు, ఆ యా ప్రకటనలను అక్షరార్థముగా పరిగణించవలసి యుండునా లేదా అని ఒకరు సంశయపడవచ్చు. దేవదూతలను కెరూబులు మరియు సెరాపుల వంటి తరతమ అంతస్తుల క్రమంలో ఉంచబడు విషయం ఉజ్జాయింపుగా ఏర్పరచుకొనబడిన అభిప్రాయమై యున్నది. బైబిలు కథనము క్రమంలో దేవుని నుండి పంపబడిన వార్తాహరులు అగుపిస్తారు. ఇటువంటి జీవులు ఉండిరని విదితమగుచున్నది. మనకు ఇంతవరకు మాత్రమే తెలియును.

2 పేతురు 2:4లో “భూతము” అనే పదము, లేదా “సాతాను” అనే పదము అగుపించుట లేదు.[4] అట్లయినప్పటికిని, ఈ వచనము వాని ఆరంభము గూర్చిన ఒక ప్రకటనగా పరిగణింపబడుచున్నది. సాతాను ఒక దేవదూతయై యుండెననియు, వానికుండిన గర్వము చేత వాడు దేవునికి విరోధముగా తిరుగుబాటు చేసాడనియు ఎంతో కాలంగా కొనసాగుతున్న ఒక సాంప్రదాయమున్నది. సంబంధిత విషయము గూర్చిన వాంగ్మూలములు బైబిలులో తక్కువగా ఉన్నాయి. ప్రకటన 12వ అధ్యాయం యోహాను చేత చేయబడిన ఎక్కువగా అలంకారికమైన, అసాధ్యమైన వాంగ్మూలమై యున్నది. సాతాను ఆరంభం గూర్చి సందర్భశుద్ధిగల ఒక వాంగ్మూలమును ఈ వాక్యభాగంలో నుంచి వెలికితీయడం కష్టతరమై యున్నది. “సాతాను మెరుపు వలె ఆకాశము నుంచి పడుట చూచితిని” అని యేసు చెప్పినప్పుడు (లూకా 10:18), డెబ్బది మంది చేసిన పనుల ఫలితంగా ఏర్పడిన సాతాను యొక్క ఆత్మసంబంధమైన ఓటమి గూర్చి ఆయన మాటలాడుచుండెనని సందర్భము దానిని స్పష్టం చేస్తుంది. యెహెజ్కేలు 28 వంటి వాక్యభాగములు తూరు దేశముపై దేవుడు తీర్చిన తీర్పు గూర్చి చెప్పుచున్నవి. ఈ అధ్యాయం ఏదెను వనముకు సంబంధించిన సామ్యములున్నప్పటికిని, సాతాను యొక్క ఆరంభమును గూర్చిన ప్రస్తావనలను దానిలో గమనించడం వింతైన విషయమై యున్నది. దేవదూతల వలె, సాతాను బైబిలులో సామాన్యంగా అగుపిస్తాడు. సాతానునకును మానవులు చేయు పాపమునకును గల సంబంధమేమిటో స్పష్టంగా తెలియడం లేదు. వాడు ఏంచేసినా, నేరారోపణల నుంచి మానవుల బాధ్యతకు విముక్తి కలిగంచడని స్పష్టమవుతుంది.

ఈ విషయమై మనము చెప్పుకొనగలిగినదెల్లా, ఎక్కడో ఒక చోట, ఎప్పుడో ఒకప్పుడు దేవదూతలు **పాపము చేసారు**. దేవదూతలు పాపము చేసారనుటకు పేతురు, బైబిలులోని ఏదైన ఒక సంఘటనను ఉదహరించి పేర్కొనుచుండినట్లయితే, దానికి ఆదికాండము 6:1–4 ఉత్తమమైన ఉదాహరణమై యుంటుంది. జలప్రళయమునకు కొద్ది కాలము క్రితం, “దేవుని కుమారులు నరుల కుమార్తెలు చక్కనివారని చూచి వారందరిలో తమకు మనస్సు వచ్చిన స్త్రీలను వివాహము చేసికొనిరి” అని ఆదికాండములో వ్రాయబడి యున్నది. సృష్టి యొక్క దుర్మార్గత గుర్తింపబడింది ఈ సందర్భములోనే దేవుడు జలప్రళయము సంపాడనేది దాని పర్యవసానమై యుండింది. “దేవదూత” అనే పదం ఆదికాండము ఆరవ అధ్యాయంలో పేర్కొనబడనప్పటికిని, “దేవుని కుమారులు” అనే మాటలు యోబు 1:6 వలె, పరలోక

ప్రాణులను సూచింపవచ్చు.

పేతురు పేర్కొనుచున్న దేవదూతలు, ఆదికాండము 6:2లోని "దేవుని కుమారులకు" సమానమైనవారై యున్నారనే అభిప్రాయమునకు అవసరమైన మద్దత్తు కొరకు తరచుగా ఉదహరించి చెప్పబడు ఇతర ఆలోచనలై యున్నాయి. క్రొత్త నిబంధనతాలములో, ఆదికాండము 6:2లోని "దేవుని కుమారుల" గూర్చి యూదుల మకోపదేశకులు ఎంతో ఎక్కువ ఆసక్తి కనుపర్చారు, దాదాపుగా వారికి అదొక మనోవికాస స్థిరీకారణంగా మారింది. 1 హనోకు అని సంబోధింపబడు కాలం నుంచి ఆదికాండము 6వ అధ్యాయం లోని వృత్తాంతమును సింగారిస్తున్న ఆసక్తికరమైన కార్యమొకటున్నది. 1 హనోకు అని సంబోధింపబడు కాలమును యూదా ఉదహరించి పేర్కొంటున్నాడు గనుక, పేతురు మరియు యూదాకు కూడ ఈ విషయం సుపరిచితమైనదే అని చెప్పుకొనడం క్షేమదాయకం అవుతుంది. ఇంకా, నోవాహు కాలములో లోకమునకు తీర్చబడిన తీర్పును పేతురు తన రెండ పత్రికల్లోను ముమ్మారు ఉదహరించి పేర్కొనుచున్నాడు (1 పేతురు 3:19–20; 2 పేతురు 2:5; 3:6). "దేవుని కుమారుల" గూర్చిన సంఘటన జలప్రళయము ప్రవేశపెట్టబడిన అధ్యాయమును మొదలుపెట్టుతుంది.

చివరకు నిదర్శనము నిశ్చయమైందిగా లేదు. దేవదూతలు పాతాళ లోకమందలి కటిక చీకటి గల బిలములలోనికి త్రోసివేయబడిరని పేతురు చెప్పినప్పుడు, అతని మనస్సులో ఆదికాండము 6వ అధ్యాయంలో పేర్కొనబడిన "దేవుని కుమారులు" లేకపోయి యుండవచ్చు. ఇదే నిజమైతే, పాపిష్ఠి దేవదూతల విషయాన్ని తెలియజెప్పు పాత నిబంధనలోని మరొక వాక్యభాగము గూర్చి ఆలోచన చేయడం కష్టతరమవుతుంది. దేవదూతలకు తీర్చబడిన తీర్పును యూదా కూడ పరోక్షంగా సూచించాడు, కాని దేవుడు వారి కోసం నియమించిన స్థిలంతో ఆ దేవదూతలు సంతృప్తిచెందనందు వలన త్రోసివేయబడిరని కూడ చేర్చాడు. దేవదూతల పాపముల వెనుక గల నిర్దిష్టమైన పరిస్థితుల గూర్చి యూదా పేతురిచ్చిన వివరాల కంటె ఎక్కువేమీ ఇవ్వలేదు.

పేతురు, **దేవదూతలు పాపము చేసినప్పుడు దేవుడు వారిని విడిచిపెట్టక పాతాళ లోకమందలి కటిక చీకటి గల బిలములలోనికి త్రోసివేసెనని** చెప్పుచున్నాడు. "నరకము లోనికి త్రోసివేయబడిరి" అని అనువదింపబడి పదజాలము (*tartaroō*) "పాతాళ లోకబిలములలో ఉంచబడిరి" ("consigned to Tartarus") అని అర్థమిస్తున్న క్రియా పదజాలమై యున్నది. ఇది క్రొత్త నిబంధనలో ఇచ్చట మాత్రమే ప్రయోగింపబడింది. అన్యమతారాధికుల సాహిత్యంలో, టార్టారస్, అధో జగత్తులో ఒక భాగమై యుండింది, అచ్చట ఒలింపియ దేవతల పూర్వీకులైన టైటానులు ఉంచబడి యుండిరి. మానవులకు అతీతమైన ప్రాణులు, ఈ సందర్భంలో దేవదూతలు, ఆయన అంశమై యున్నందుకు బహుశా పేతురు ఈ పదమును ఎంపికచేసుకొని యుంటాడు. ఊహింపబడుచున్నట్లు దుర్మార్గులైనవారు పాతాళ లోకంలో ఉంచబడిరని ఆయన చెప్పియుండవచ్చు.

దేవదూతలు "చీకటి గొలుసులతో [*seirais*]" బందింపబడిరని కొన్ని చేతిరాత ప్రతులు చెప్పుచున్నవి, ఇతరమైనవి "వారు చీకటి గల బిలములసో [*sirois*]" బంధింపబడిరని చెప్పుచున్నవి. NASB అనువాదము **చీకటి గల బిలములలో** అనే పదజాలముతో రెండవ పఠనమును ఇష్టపడుతుంది. మనము పై రెండింటిలో దేనిని ఎంపికచేసుకొనినను దానితో

నిమిత్తం లేకుండా ఈ ఆలోచనల్లో కొంత తేడా ఉన్నది. “గొలుసులు” లేదా “బిలములు” స్పష్టంగా ఒక రూపకాలంకారమై యున్నది. ఆత్మసంబంధమైన ప్రాణుల విషయంలో అక్షరార్థమైన గొలుసులు లేదా బిలములకు అర్థమే లేదు దేవదుతలు వేచియుంటున్న **తీర్పు** ప్రభువు తిరిగి వచ్చినప్పుడు మనమందరమును దేవుని యెదుట నిలువబడిన సమయంలో తీర్చబడనైయున్న అదే తీర్పైయున్నదని స్పష్టమవుతుంది.

**వచనము 5.** అపొస్తలుడు తన దృష్టిని అబద్ధ బోధకులకు కచ్చితంగా తీర్చబడనై యుండిన తీర్పుపై నిలిపియుంచుతున్నాడు. దేవుడు దేవదూతలను విడిచిపెట్టనట్లయితే, ఆయన **పూర్వకాలమందున్న లోకమును** సహితము విడిచిపెట్టలేదు. ఆదికాండము 6వ అధ్యాయంలో, జలప్రళయమును గూర్చిన వృత్తాంతము నరుల కుమార్తెలను వివాహమాడిన దేవుని కుమారుల గూర్చిన వర్ణన వెనువెంటనే వచ్చుచున్నది. పైన పేర్కొనబడినట్లుగా, 2:4లో పేర్కొనబడిన “దేవదూతలు” ఆదికాండము 6వ అధ్యాయంలో పేర్కొనబడిన “దేవుని కుమారుల”కు సమానమైనదై యున్నదనే సలహాకు, ఈ సంఘటనల పరంపర కొంత మద్దత్తు పలుకుతుంది. పేతురు వలెనే, యూదా కూడ దేవుడు దుర్నీతికి తీర్పు తీర్చిన మూడు ఉదాహరణములను పరోక్షంగా సూచించాడు. ఈ మూడింటిలోని రెండు ఒకటే అయియున్నవి, కాని యూదా జలప్రళయమునకు సంబంధించిన కథకు బదులుగా దేవుడు ఇశ్రాయేలీయులకు అరణ్యములో తీర్చిన తీర్పును ప్రయోగించాడు (యూదా 5). దేవుడు తీర్చిన తీర్పును పేతురు జలప్రళయమును ఇచ్చట మరియు 3:5, 6లోను ప్రస్తావించాడు; యూదాయైతే జలప్రళయము గూర్చి పేర్కొననే లేదు.

నోవాహును **నీతిని ప్రకటించిన నోవాహు** అని సంబోధించడం ద్వారా పేతురు యూదులకు మరియు క్రైస్తవులకు సంబంధించిన సాంప్రదాయమును అనుసరించాడు. ఆయన చూచిన భక్తిహీనత నంతటినిబట్టి నోవహు కచ్చితంగా దుఃఖించెడివాడని అనుకొనడం సహేతుకమే అవుతుంది. వారు తమ దుర్మార్గతల నుంచి తప్పుకొని నీతియుక్తమైన జీవితములు జీవించవలెనని తన సమకాలీనులకు నచ్చజెప్పి వారిని ఒప్పించడానికి నోవహు పడిన పాటును ఒకడు ఊహించుకొనవచ్చు. ఏదియేమైనా, ఆదికాండములో మానవులు తమంతట తాముగా కలుగజేసుకున్న దుస్థితి గూర్చి దుఃఖించింది దేవుడై యుండెను, నోవాహు కాదు.

> నరుల చెడుతనము భూమి మీద గొప్పదనియు, వారి హృదయము యొక్క తలంపులలోని ఊహ అంతతయు ఎల్లప్పుడు కేవలము చెడ్డదనియు యెహోవా చూచి తాను భూమి మీద నరులను చేసినందుకు యెహోవా సంతాపము నొంది తన హృదయములో నొచ్చుకొనెను (ఆదికాండము 6:5, 6).

“దేవుడు భూలోకమును చూచినప్పుడు, అది చెడిపోయి యుండెను; భూమి మీద సమస్త శరీరులు తమ మార్గమును చెరిపివేసుకొని యుండిరి” అని గ్రంథంలో అటుతరువాత వ్రాయబడి యున్నది (6:12).

ఆదికాండములో, ఎక్కడా కూడ నోవాహు ప్రకటించిన రిఫరెన్సు లేదు. ఆయన నీతిమంతుడని వర్ణింపబడి యున్నది. ఆయన ఒక ఓడను నిర్మింపవలెనని దేవుడాయనకు అప్పజెప్పిన పనిలో ఆయన విశ్వసనీయమైనవాడై యుండెను. పేతురుకైతే, నోవాహు నీతిని

ప్రకటించడం గూర్చిన విషయం తాను తెలియజెప్పుతున్న వివరంలో ప్రధాన అంశమేమీ కాదు. పేతురు యొక్క ప్రధానాంశం, దేవుని తీర్పు. దేవుడు జలప్రళయానికి పూర్వపు కాలమునకు సంబంధించిన లోకమునకు తీర్చిన తీర్పుపై సంఘములలో ఇబ్బందులు కలుగజేయుచుండిరని పేతురు ప్రస్తావించిన అబద్ధ బోధకులు తమ సావధానమును ఉంచియుండినట్లయితే వారు మంచి పనే చసినవారై యుండెడివారు.

దేవుడు **నోవాహును మరి యేడుగురిని కాపాడెనని** పేతురు చెప్పుచున్న సందర్భంలో, NASB బైబిల్, ఇతర అనువాదముల వలెనే, గ్రీకును దండాన్వయము చేయుచున్నది. "దేవుడు ఎనిమిదవవాడైన నోవాహును కాపాడెను" అనేది గ్రీకు అక్షరార్థ ప్రకారమైన వాచనమైయున్నది. 1 పేతురు 3:19–20లో, జలప్రళయము నుంచి రక్షణ పొందిన "ఎనిమిది మంది" గూర్చి కూడ అపొస్తలుడు ప్రస్తావించాడు. ఆదికాండములోని కథనములో, నోవాహు, ఆయన భార్య, అతని ముగ్గురు కుమారులు, మరియు వారి భార్యలు, ఆ ఎనమండుగురై యుండిరి (ఆదికాండము 8:18). దాని సాంకేతిక ప్రాముఖ్యతనుబట్టి అపొస్తలుడు "ఎనిమిది" అనే సంఖ్యను ప్రయోగించుటలో తగు జాగ్రత్త తీసుకున్నాడని రిచర్డ్ జే. బౌక్‌హామ్ నమ్మాడు. ఆది క్రైస్తవులు రానైయుండిన యుగమును ఎనిమిదవ దినముగా, ఆదికాండము 1; 2 అధ్యాయములలో వివరింపబడిన సృష్టి దినములకు చేర్చబడిన దినముగా, పరిగణించారు. ఇంకా, ఆదివారమును "ఎనిమిదవ దినము"గా, వారము లోని మిగిలిన దినముల నుంచి ప్రత్యేకింపబడిన దినముగా, వారు చెప్పుకున్నారు.[5]

మిగిలిన మానవజాతికి సంబంధించినంత వరకు, దేవుడు **భక్తిహీనుల సమూహము మీదికి జలప్రళయమును రప్పించాడు**. జలప్రళయమును రప్పించడం ద్వారా ఆయన తానే స్వాధికారాపేక్షతో నీతిని వాంఛించుచున్నవాడై యున్నాడని చూపిస్తున్నాడు. ఆ నాడు లోకమునకు తీర్పు తీర్చిన దేవుడే, మరొక పర్యాయము తీర్పు తీరుస్తాడు ఎనమండుగురిని విడిచిపెట్టాడని గమనించడంలో పేతురు పాఠకులు విఫలులుకారు. పాపము చేసిన దేవదూతల విషయంలో, ఏ ఒక్కరైనను విడిచిపెట్టబడలేదు. జలప్రళయము వచ్చినప్పుడు, దేవుడు భక్తిపరులను కాపాడాడు. అంత్య తీర్పు సమయంలో, దేవుడు నోవాహును కాపాడిన విధంగానే విశ్వసనీయమైన వారిని ఆయన మరణము నుంచి లాగివేసుతకుంటాడని ఆశింపబడవచ్చు. నోవాహు వలెనే, పేతురు పాఠకులు సహితం నీతిని ప్రకటించువారై యుండవలెనని దేవుడు ఆశించాడు. జలప్రళయమానికి పూర్వపు కాలమునకు సంబంధించిన లోకము నాశనము చేయబడుట, పాపము చేసిన దేవదూతలు నశింపజేయబడుటతో పొంతనగలదై యున్నది. ఎనమండుగురు కాపాడబడుట ఏదో ఒక క్రొత్త విషయానికి దోహదపడుతుంది.

**వచనము 6.** ఆయన ఇంతకు ముందు చేసినట్లుగానే, ఇప్పుడు దేవుని తీర్పునకు సంబంధించిన మూడవ ఉదాహరణము కొరకు పేతురు ఆదికాండము మీద ఆధారపడుతున్నాడు. పాపము చేసిన దేవదూతలకు మరియు జలప్రళయమానికి పూర్వపు కాలమునకు సంబంధించిన లోకమునకు తీర్పు తీర్చినట్లే, **ఆయన సొదొమ గొమొఱ్ఱాలను పట్టణములను భస్మముచేసారు**. సొదొమ మరియు గొమొఱ్ఱా లను పట్టనములకు బైబిల్‌లో చెప్పుకోదగినంత ప్రాముఖ్యత ఇవ్వబడుతుంది. ఆదికాండము 19వ అధ్యాయంలో గ్రంథస్థం చేయబడిన ఈ పట్టణముల నాశనమునకు సంబంధించిన

నివేదిక తరువాత, మోషే మరియు ప్రవక్తలు ఈ పట్టణములను తరచుగా ఇశ్రాయేలు ప్రజల యెదుట దేవుడు తీర్పు తీర్చు భక్తిహీనులకు ఉదాహరణముగా పేర్కొనుచుండిరి (ద్వితీయోపదేశకాండము 29:23; 32:32; యెషయా 1:9, 10; 3:9; 13:19; యిర్మీయా 23:14; 49:18; 50:40; విలాపవాక్యములు 4:6; యెహెజ్కేలు 16:46–56; ఆమోసు 4:11; జెఫన్యా 2:9). మత్తయి మరియు లూకా సువార్తలలో, సొదొమ పట్టణము గూర్చి ఐదు రిఫరెన్సులున్నాయి; మరియు పౌలు ఈ పట్టణమును ఒక్క మారు మాత్రమే పేర్కొన్నాడు (రోమీయులకు 9:29).

దేవుని తీర్పు గూర్చిన ఖచ్చితత్వమును సోదాహరణంగా చిత్రీకరించడానికి పేతురు మరియు యూదా కూడ ఈ పట్టణములను పేర్కొన్నారు. యూదులకు మరియు క్రైస్తవులకు సంబంధించిన రెండు మూలాధారముల నుంచి ఇంచుమించుగా క్రొత్త నిబంధనకు సమకాలీనమై యుండిన కాలము నుంచి బ్రతికి బయటపడిన రచనలు సొదొమ మరియు గొమొఱ్ఱాలను పట్టణములను దేవుడు దుర్మార్గులకు తీర్పు తీర్పునకు ఉదాహరణములుగా తరచుగా దృష్టాంతరీకరించుచుండును. లోతు భార్య మారిపోయిన ఉప్పు స్తంభమును తాను స్వయాన చూచినట్లు జోసీఫస్ సాధికారంతో చెప్పుచున్నాడు.[6] ఈ పట్టణముల దుష్టత్వమును పేతురు సాధారణ పదములలో ప్రస్తావిస్తున్నాడు, కాని యూదా ఈ పట్టణములు చేసిన పాపమును అనగా, పురుషులలోని స్వలింగ సంపర్కమును సూటిగా పేర్కొనుచున్నాడు (యూదా 7పై గల వ్యాఖ్యానము చూడుము). సొదొమ పట్టణము ఆంగ్ల భాషలో దాని ముద్రను "sodomite" అనే పదంలో మిగిలించింది.

ఈ పట్టణములకు తీర్చబడిన తీర్పు గూర్చి పేతురు నిర్దిష్టంగా పేర్కొంటున్నాడు. ఆయన **వాటిని భస్మము చేసి నాశనము చేసెను**. సాంప్రదాయికంగా, యూదులు సొదొమ మరియు గొమొఱ్ఱాలను పట్టణముల స్థావరములను మృతసముద్రము ప్రాంతంలో కనుగొన్నారు. మృత సముద్రము చుట్టూర ఉన్న ప్రదేశము ఉప్పు మయమై, ఎండిపోయి, బంజరుభూమియై యున్నది. ఈ ప్రదేశం దాదాపుగా భస్మమైపోయిందనే చెప్పుకొనవచ్చు. ఒక ప్రాచీన ఛాయాచిత్రకారుడు, పేతురు సమకాలీనుడు, మృత సముద్రము చుట్టూర ఉన్న ఈ ప్రాంతమును "బూడిద మయమైన ప్రదేశం"గా వర్ణించాడు. అతడు "భస్మము"ను సూచించు పేతురు ప్రయోగించిన క్రియ (*tephroō*) వంటి ఒక పదమును ప్రయోగించాడు.[7] అపొస్తలుడు లూకా 17:26–30లోని యేసు వలె, దేవుడు నీటి చేత తీర్పు తీర్చును సోదాహరణంగా చిత్రీకరించడానికి నోవాహు కాలము నాటి లోకమును అగ్ని చేత తీర్చు తీర్పును చిత్రీకరించడానికి సొదొమ గొమొఱ్ఱాలను పట్టణములను ప్రయోగించాడు.

సొదమ గొమొఱ్ఱాలను పట్టణములకు పట్టిన గతి **భక్తిహీనులగువారికి దృష్టాంతముగా** పనికివచ్చుచున్నది. "దృష్టాంతము" (*hupodeigma*) అని అనువదింపబడిన పదము ఒకరు అనుకరించదగు నిర్మాణాత్మకమైన ఉదాహరణమును, లేదా ఒకరు తప్పనిసరిగా తప్పుకొనవలసిన ఒక వ్యతిరేకార్థకమైన ఉదాహరణమును సూచింపవచ్చు. అన్వయింపబడు సంబంధిత అర్థాన్ని ఆ యా సందర్భం నిర్ధరిస్తుంది. క్రైస్తవులకు యేసు "మాదిరియై" యున్నాడని చెప్పబడినప్పుడు (1 పేతురు 2:21), గ్రంథకర్త భిన్నమైన గ్రీకు పదమును అనగా, ఎక్కువ నియమానుసారంగా నిర్మాణాత్మకమైన మాదిరిని సూచించు పదమును ప్రయోగించాడనేది ఆసక్తికరమైన విషయమై యున్నది. "భక్తిహీనమైన జీవితము

జీవివించువారు" దేవుడు సొదొమమొఱ్ఱాలను పట్టణములకు తీర్చబడిన తీర్పుపై తమ దృష్టిని కేంద్రీకరించినట్లయితే వారు మేలైనది చేసినవారగుదురని పేతురు చెప్పినప్పుడు అతని మనస్సులో అబద్ధ బోధకులుండిరి.

**వచనము 7.** పేతురు చర్చించుచుండిన అంశము నోవాహు జీవించిన లోకమై యుండినప్పుడు, దేవుడు విస్వసనీయులై యుండిన ఎనమండుగురిని కాపాడాడని తన పాఠకులకు గుర్తుచేయడం ద్వారా దుర్ఘటనతో కూడిన తీర్పు గూర్చిన అనుస్మారకమును ఆయన మెత్తబర్చాడు. అదే విధంగా, దేవుడు సొదొమ గొమొఱ్ఱాలను పట్టణములపై అగ్నిని కురిపించినప్పుడు, **ఆయన నీతిమంతుడగు లోతును తప్పించెను.** దేవుడు గతంలో విశ్వసనీయులైనవారికి విడుదల కలుగజేసినట్లుగానే, అబద్ధ బోధకులకు తీర్పు తీర్చబడినప్పుడు విశ్వసనీయులైనవారిని ఆయన విడిపించుననేది ఇచ్చట గల ఆలోచనయై యున్నది. ఏదియేమైనా, పేతురు లోతును గూర్చిన చర్చ విషయమైన తన వివరములతో కూడిన ఆలోచనను ఎన్నడును పూర్తిగా వ్యక్తంచేయలేకపయాడు.

ఈ వచనము "దేవుడు వారిని విడిచిపెట్టక" అని (NASB ప్రకారం) 2:4లో మొదలైన, సుదీర్ఘమైన, సంశ్లిష్టమైన వాక్యములో ఒక భాగమై యున్నది. 7వ వచనంలో, వాక్యం ఆంగ్లములో సరైన అర్థము నిచ్చుటకు అనుకూలంగా ఉండవలెనని అనువాదకులు ఈ పదాన్ని చేర్చారని పాఠకునికి ప్రకటించడానికి NASB ఏటవాలు అక్షరములలో నున్న ... నట్లయితే అనే పదమును పున:రుక్తం చేయుచున్నది. ఇలా చేర్చబడిన "... నట్లయితే" అనే పదము 2:9లోని "అలాగైతే" అనే పదము చేర్చబడునట్లు చేసింది గనుక సాపేక్షమైన వాక్యము పూర్తయ్యింది. (NASB ప్రకారం) 2:4లోని "... నట్లయితే" అనే ఉపవాక్యం "అలాగైతే అబద్ధ బోధకులను (2:1-3లో పేర్కొనబడిన బోధకులను) దేవుడు విడిచిపెట్టడు"గా పరిణమించాలని ఒకరు ఆశిస్తారు. విశేషంగా, పేతురు లోతు పేరును పేర్కొనుట వలన అది అసలు విషయాన్ని వదిలిపెట్టి ప్రక్క దారి పట్టించింది.

పేతురు లోతును "నీతిమంతుడు" అని పిలుస్తూ, **దుర్మార్గుల కామ వికారయుక్తమైన నడవడిచేత బహు బాధపడిన నీతిమంతుడగు లోతు** అని చెప్పడం ఆశ్చర్యజనకంగా ఉన్నది. ఆదికాండము 13:1-13లో ఒకరు లోతు కథను చదివినప్పుడు, మనస్సులోనికి వచ్చే విశేషణం "నీతి" కాదు. లోతు యొక్క పెద్దనాన్నగారైన అబ్రాము లోతు తన మందలను మేపుటకును కాయుటకును సానుకూలంగా నుండు భూప్రదేశములలోని సారవంతమైన భాగములను అతనికిచ్చాడు. లోతు సారవంతమైన యొర్దాను లోయను ఎంపికచేసుకున్నాడు. సొదొమ పట్టణము దుష్టత్వముతో కూడినదై యుండినప్పటికిని లోతు "సొదొమ దగ్గర తన గుడారము వేసికొనెను" (ఆదికాండము 13:12).

లోతు దేవదూతల యెడల ప్రదర్శించిన ఆతిథ్యమును (ఆదికాండము 19:1-3) జ్ఞాపకంచేసుకొన్నందు వలననే పేతురు అతనిని "నీతిమంతుడు" అని పిలుచుచుండవచ్చు. ఇంకా, పొంచియుండిన దేవుని తీర్పునుబట్టి లోతు ఆ పట్టణమును విడిచిపెట్టి వెళ్లవలసినదని దేవుడిచ్చిన హెచ్చరిక, అబ్రాహాము యొక్క తమ్ముని కుమారుడు సొదొమ పట్టణం యొక్క దుర్మార్గము చేత పూర్తిగా ప్రభావితుడు కాలేదనే అంతర్భావమును సూచించుచున్నది. చివరగా, మనము పేతురు మాటను నమ్మవలెను. మనము ఆదికాండము చదవడం ద్వారా తెలిసికొనలేకపోయిన విషయాన్ని పేతురు మనకు తెలియజెప్పుతున్నాడు.

ఆదికాండములో, తన పొరుగువారి నడవడి చేత లోతు "కుంగదీయబడెను" అనే సూచన ఏదియు లేదు ఏదియేమైనా, సొదొమ పట్టణం నాశనము చేయబడినప్పుడు దేవుడతనిని ఎందుకు తప్పించాడో తెలిసికొనుటకు భక్తిపూర్వకమైన అతని నడవడి ఒక మంచి వివరమై యున్నది.

**వచనము 8.** ఆదికాండములో లోతు అత్యంత అనుగ్రహపూర్వకమైన వెలుగులో ఎల్లప్పుడు నివేదింపబడని కారణాన పేతురు అతని నీతి గూర్చి ఎక్కువగా వివరించి యుండవచ్చు. **తాను చూచినవాటినిబట్టియు వినినవాటినిబట్టియు నీతి గల లోతు మనస్సు నొప్పింపబడింది**. సొదొమ పట్టణస్థుల భక్తిహీనతను నిశ్చేష్టగా చూస్తూ ఊరకుండుటకు బదులుగా, దాని చేత లోతు కలత కలిగించబడిన వాడయ్యాడు. సొదొమ పట్టణస్థుల అక్రమమైన క్రియలను చూడవలసి మరియు వాటి గూర్చి వినవలసి వచ్చినప్పుడు అతడు బహుగా బాధపడ్డాడు.

అదే విధంగా, క్రూరత్వము, అతిలాలసత్వము, మరియు విగ్రహారాధన సర్వసామాన్యమైన సంగతులై యుండిన లోకములో పేతురు పాఠకులు జీవించవలసినవారై యుండిరి. ధ్వనింపునిస్తున్న అపొస్తలుని సందేశం ద్విగుణమైనదై యున్నది: (1) దేవుడు భక్తిహీనులకు తీర్పు తీరుస్తూనే, ఆయన విశ్వసనీయమైనవారిని తప్పిస్తాడు. (2) ప్రాపంచిక పాపముతో క్రైస్తవులు రాజీపడకూడదు, లేదంటే భక్తిహీనులకు కేటాయింపబడిన తీర్పులో వారు కూడ భాగస్థులగుదురు. లోతు మాదిరి నుంచి నేర్చుకొనుచు, క్రైస్తవులు పాపమును చూలకనగా పరిగణించనే కూడదు. లోతు సొదొమ పట్టణం నుంచి పారిపోయినప్పుడు అతడు మరణము నుంచి తప్పించుకున్నాడు, కాని భక్తిహీనులైన వారి మధ్య నివసించిన దాని పర్యవసానముల నన్నింటి నుంచి తప్పించుకొనలేకపోయాడు. అతడు తన భార్యను మరియు తన సమస్త ఆస్తిపాస్తులను కోల్పోయాడు. దేవుడు పాపిని అంత్య నాశనము నుంచి కాపాడినప్పటికిని, పాపముతో సరసాలాడుట వలన కలిగే ఘోరమైన పర్యవసానములుంటాయి.

**వచనము 9.** దాని ముగింపు మనము ఆసిస్తున్న విధంగా లేకున్నప్పటికిని, చివరకు మనము (NASB ప్రకారం) 2:4లో మొదలైన వాక్యము యొక్క ముగింపునకు చేరుకుంటున్నాము. ఈ వాక్యము తీర్పుతో మొదలవుతుంది; భక్తిగలవారు తప్పింపబడుట, దుర్మార్గులకు తీర్పు తీర్చబడుటతో ముగుస్తుంది. సంఘములలో చొరవబడి సంఘ సభ్యులలో కలత కలిగించుచుండిన అబద్ధ బోధకుల క్రియలను దేవుడు అలక్ష్యము చేయుచుండలేదని తన పాఠకులకు అభయమిచ్చుటకై, దేవుడు దుర్మార్గులకు తీర్పు తీర్చుట గూర్చి లేఖనములలో గల మూడు ఉదాహరణములను పేతురు గుర్తుకు తెచ్చుకుంటున్నాడు: (1) పాపము చేసిన దేవదూతలు, (2) జలప్రళయానికి పూర్వపు కాలమునకు సంబంధించిన నోవాహు కాలము నాటి లోకము, మరియు (3) సొదొమ మరియు గొమొఱ్ఱాలను పట్టణములు. చివరి రెండు సందర్భములలో, దేవుని విడుదలను కూడ పేతురు జోడిస్తున్నాడు; **భక్తులను శోధనలో నుండి తప్పించుటకును ... ప్రభువు సమర్థుడు**. "శోధన" (*peirasmos*) పరీక్షలను సూచిస్తుంది. వారి హృదయాన్ని ఎల్లవేళలందు పాపము మీదనే దృష్టిసారించిన జనుల మధ్య అతడు నివసిస్తున్నాడని తెలిసికొనినప్పుడు నోవాహు ఎన్నో పరీక్షలను ఎదుర్కొన్నాడు. తన పొగురువారి అక్రమమైన క్రియల చేత అతని మనస్సు నొప్పింపబడినప్పుడు లోతు ఎన్నో పరీక్షలను ఎదుర్కొన్నాడు. తన పొరుగువారి అక్రమమైన క్రియల చేత అతని మనస్సు

నొప్పింపబడినప్పుడు లోతు ఎన్నో పరీక్షలను ఎదుర్కొన్నాడు. ప్రతి సందర్భంలో, నాశనము ఎదురైనప్పుడు దేవుడు నీతిమంతులను విడిపించాడు.

పరీక్షలను ఎదిరించడానికి ప్రతి ఒక్కరు నైతిక ధైర్యాన్ని మరియు ధృఢసంకల్పమును కనుగొనరు. ఆయన శిష్యులు, "మమ్మును శోధనలోకి తేక, కీడు నుండి మమ్మును తప్పించుమని" ప్రార్థించాలని యేసు వారికి ఉపదేశించాడు (మత్తయి 6:13). అబద్ధ బోధకులు పేతురు పాఠకులలో కొందరిని బలవంతము చేయుదురు. వారిలో కొందరు యేసునందలి విశ్వాసములో నుంచి బోధకులు పేతురు పాఠకులలో కొందరిని బలవంతము చేయుదురు. వారిలో కొందరు యేసునందలి విశ్వాసములో నుంచి తొలగిపోదురు. ప్రభువు మీద అనుకొనినవారికి, పేతురు యొక్క అపొస్తలత్వ సాక్ష్యమును ఆలకించినవారికి, శోధన నెదిరించినవారికి, విడుదల కలుగుతుంది. దేవుడు నోవాహును ఏదో ఇంద్రజాలం చేసినట్టుగా అతనిని తన సాటియైన భక్తిహీనుల నుంచి తప్పించలేదు. నోవాహు విశ్వాసంతో ఓడను నిర్మించాడు (హెబ్రీయులకు 11:7). విడిపింపబడిన వాడు వెల చెల్లింపకుండా విడుదల లభించదు. దేవుడు లోతును పాపిష్ఠియైన సొదొమ పట్టణం నుంచి విడిపించాడు, కాని అట్టి ప్రక్రియలో లోతు తన భార్యను మరియు తన సమస్త ఆస్తిపాస్తులను పోగొట్టుకున్నాడు. లోతు తన సిరిసంపదలను అధికం చేసికొనవలెనని ఎంతో ఆశగలవాడై యోర్దాను లోయలో నివసించడానికి ఎంపికచేసుకున్నాడనేది వ్యంగ్యంగా ఉన్నది చివరకు, అతనికి ఏమియు మిగుల లేదు. దేవుడు లోతను విడిపించినప్పుడు అది మూల్యము చెల్లింపబడకుండా జరుగులేదు. విడుదల అనేది ఒకడు అనుకొనునంత సులభంగా లభిస్తుందని దేవుడు వాగ్దానం చేయడం లేదు. విడిపింపబడిన వాని కార్యశీలకమైన ప్రయాసముల ద్వారా ఆయన విడిపిస్తాడు. దేవుడు "భక్తిపరులను శోధన నుంచి తప్పించినప్పటికిని" పాపము దాని మూల్యమును బలవంతంగా రాబట్టుకుంటుంది.

మనుష్యుల జీవిత విషయాలతో వ్యవహరించుటలో గల దేవుని న్యాయము ఎల్లప్పుడు తక్షణమే విదితం కాదు. వారు అనుభవించుచుండిన అన్యాయముల గూర్చి దేవుడు తగు జాగరూకతగలవాడై యున్నాడనేది పేతురు తన పాఠకుల కిచ్చుచుండిన అభయమై యుండింది. ఇంకా, అబద్ధ బోధకుల భక్తిహీనమైన మార్గములను కూడ ఆయన ఎరిగినవాడై యుండెను. ఎవనిని ఎలా విడిపించాలో దేవునికి ఎరుకే. **దుర్ణీతిపరులను ... తీర్పు దినము వరకు కావలిలో ఉంచుటకు** కూడ ఆయనకు తెలిసి యున్నది. రక్షకుడుగా అరుదెంచి, సిలువపై మరణించి, పరిపాలించడానికి దేవుని కుడిపార్శ్వమునకు ఆరోహణుడైన ప్రభువు మరలా వచ్చుచున్నాడనేది క్రైస్తవ విశ్వాసమునకు ప్రాథమికమైనదై యున్నది. "క్రీస్తు కూడ, అనేకుల పాపములను భరించుటకు ఒక్కసారే అర్పింపబడి, తన కొరకు కనిపెట్టుకొని యుండువారి రక్షణ నిమిత్తము పాపము లేకుండ రెండవసారి ప్రత్యక్షమగును (హెబ్రీయులకు 9:28). ఆయన రెండవసారి ప్రత్యక్షమైనప్పుడు, ప్రతి కన్ను ఆయనను చూచును మరియు "ప్రతి నాలుక ఆయనను ఒప్పుకొనును" (ఫిలిప్పీ 2:11). ఆ సమయంలో, దేవుడు భక్తిహీనులకు తీర్పు తీర్చును. చివరకు దేవుని న్యాయమే జయిస్తుంది; కాని ఆయన వచ్చు వరకు, ఈ లోకంలో శోధన నిలియుంటుంది. ఇప్పటికైనా, ఆయన రాక మునుపే, దేవుడు భక్తిహీనులను విడిపించడానికి సమర్థుడనేది పేతురిస్తున్న అభయమై యున్నది.

**వచనము 10.** క్రొత్త నిబంధన గ్రంథం అధ్యాయములుగాను వచనములుగాను

చేయబడిన విభజన ఫ్రాన్స్ దేశమునకు చెందిన ఒక గ్రంథ ప్రచురణ కర్తయైన స్టెఫనస్ చేత పదహారవ శతాబ్దములో చేయబడింది. అనేక సందర్భాలలో, ఇట్టి విభజనలు హేతుబద్ధమైనవై యుండినవి; చదువరికి అవి ఎంతో సహాయకరమైన ఉంటున్నాయి. ఏదియేమైనా, కొన్ని సందర్భములలో, అలోచన చక్కగా ముందుకు సాగుచుండినప్పుడు మధ్యలో, ఆయన ఒక వచనమును, లేదా ఒక అధ్యాయమును సహితం, వేరుచేసాడు. చాలనంతగా విభజింపబడిన వచనమునకు 2 పేతురు 2:10 ఒక ఉదాహరణమై యున్నది. మనమిప్పుడు ఈ వచనంలోని మొదటి భాగాన్ని చూద్దాము, మిగిలిన భాగాన్ని తరువాతి విభాగంలో చర్చిద్దాము.

"దుర్నీతిపరులను ... కావలిలో ఉంచుటకు" దేవునికి తెలియుననే విషయాన్ని పేతురు సాధారణ పదములలో ఇదివరకే ధ్రువీకరించాడు. ఇప్పుడు నిర్దిష్టంగా అందుబాటులో నున్న అబద్ధ బోధకుల గూర్చి చెప్పుచున్నాడు. దుర్నీతిపరులైన ఈ బోధనకులపై రెండు హేతువుల ఆధారంగా నేరారోపణ చేస్తున్నాడు: (1) వారు **మలినమైన దురాశ కలిగి శరీరానుసారముగా నడుచుకొనుచున్నారు,** మరియు (2) వారు **ప్రభుత్వమును నిరాకరిస్తున్నారు**. తొలి పదజాలము విషయంలో అపొస్తలుడు బలమైన పదములను ప్రయోగించాడు. అక్షరాలా అనువదించినప్పుడు ఈ వాక్యము, "ముఖ్యముగా మలినము చేసికొనవలెనను కోరికతో శరీరేచ్ఛల వెంటబడువారు" అవుతుంది. పేతురు చర్చిస్తున్న విషయం సొదొమ పట్టణమై యుండింది. యూదా వలె గాక, పట్టణములోని పురుషులలో జరుగుచుండిన స్వలింగ సంపర్కమును పేతురు సూటిగా ప్రస్తావించలేదు, కాని ఇచ్చటి పద ప్రయోగ రీతి పుంమైథునమును సూచించు సకల లక్షణాలను కలిగియున్నది. ఈ మాటలు అపొస్తలుడు అబద్ధ బోధకుల జీవిత విదానముపై చేయుచుండిన దాడికి ప్రారంభ పలుకులై యుండినవి.

అబద్ధ బోధకులు "నిరాకరించిన" "ప్రభుత్వము" ఏమిటో మొత్తం మీద స్పష్టంగా లేదు. గ్రీకు పదము (*kuriotēs*) ప్రభు సంబంధియైన అధికారమును సూచించుచున్నది, అది బహుశా దేవుని అధికారమై యుండవచ్చు, లేదా ఆయన పక్షమున అధికార బాధ్యత చేపట్టినవారి, దేవదూతల అధికారమై యుండవచ్చు. పాపము చేసిన దేవదూతల గూర్చి పేతురు ఇదివరకే ప్రస్తావించాడు (2:4), గనుక దేవదూతల గూర్చి తరువాతి వచనములలో మరొక పర్యాయం ప్రస్తావించినప్పటికిని, అబద్ధ బోధకులు దేవదూతలపై ఏదైనా మనోవికాస నిరోధనం లేదా దేవదూతల అధికారం కలిగియుండిరనే సూచన ఏదియు లేదు. తరువాతి గూఢమైన ఆధ్యాత్మిక జ్ఞానంతో కూడిన ఊహాలోకంలో దేవదూతల ప్రాముఖ్యతను ఎరిగియుండి, అబద్ధ బోధకులు గూఢమైన ఆధ్యాత్మిక జ్ఞానంతో కూడిన ప్రవృత్తులు కలిగియుండిరని భావించెడివారు, ఈ అధికారాలు దేవదూతలకు సంబంధించినవై యుండినవని అర్థంచేసికొనే అవకాశాలున్నాయి. అబద్ధ బోధకుల తెగువగల, స్వేచ్ఛాపరమైన విధానముల విషయంలో (2:9–10, 18) పేతురు వారిపై నేరారోపణ చేసినందు వలన, వారు క్రీస్తు యొక్క అధికారమునే లేదా క్రీస్తు అపొస్తలులకు నియుక్తము చేసిన అధికారమును వారు నిరాకరించారని పేతురు భావించియుండుననేది సంభావ్యమై యున్నది. అబద్ధ బోధకులు పరిశుద్ధాత్మ చేత ప్రేరేపింపబడి దేవుని వార్తాహరుల ద్వారా ప్రదానం చేయబడిన బోధలను తృణీకరించారు.

## అబద్ధ బోధకుల శీలము (2:10-16)

**10వీరు తెగువగలవారును స్వేచ్ఛాపరులునై మహాత్ములను దూషింప వెరువకయున్నారు.**
**11దేవదూతలు వారికంటె మరి అధికమైన బలమును శక్తియు గలవారైనను, ప్రభువు**
**ఎదుట వారిని దూషించి వారిమీద నేరము మోప వెరతురు. 12వారైతే పట్టబడి చంపబడుట**
**కే స్వభావసిద్ధముగా పుట్టిన వివేకశూన్యములగు మృగములవలె ఉండి, తమకు తెలియని**
**విషయములను గూర్చి దూషించుచు, తమ దుష్ప్రవర్తనకు ప్రతిఫలముగా హాని**
**అనుభవించుచు, తాము చేయు నాశనముతోనే తామే నాశనము పొందుదురు, 13ఒకనాటి**
**సుఖానుభవము సంతోషమని యెంచుకొందురు. వారు కళంకములును నిందాస్పదములునై**
**తమ ప్రేమవిందులలో మీతోకూడ అన్న పానములు పుచ్చుకొనుచు తమ భోగములయందు**
**సుఖించుదురు. 14వ్యభిచారిణిని చూచి ఆశించుచు పాపము మానలేని కన్నులు గలవారును,**
**అస్థిరులైనవారి మనస్సులను మరులుకొల్పుచు లోభిత్వమందు సాధకముచేయబడిన**
**హృదయముగలవారును, శాపగ్రస్తులునైయుండి, 15తిన్న నిమార్గమును విడిచి బెయోరు**
**కుమారుడైన బిలము పోయిన మార్గమునుబట్టి త్రోవతప్పిపోయిరి. 16ఆ బిలము దుర్నీతివలన**
**కలుగు బహుమానమును ప్రేమించెను; అయితే తాను చేసిన అతి క్రమము నిమిత్తము**
**అతడు గద్దింపబడెను; ఎట్లనగా నోరులేని గార్దభము మానవస్వరముతో మాటలాడి ఆ**
**ప్రవక్తయొక్క వెఱ్ఱితనము అడ్డగించెను.**

అబద్ధ బోధకులకు దేవుడు నిశ్చయంగా తీర్పు తీర్చునని తన పాఠకులకు అభయమొసగిన తరువాత, అపొస్తలుడు వారి గుణశీలముపై తన శాయశక్తులా దాడి చేయడానికి మొదలుపెట్టాడు. వారు బోధించినదేమిటో పేతురు మనకు యింకా ఎక్కువగా తెలియజెప్పియుంటే బాగుండేది. వాస్తవముల గూర్చిన చర్చను కాపాడవలెననియు, మరొకరి పరువు ప్రతిష్ఠకు హాని తలపెట్టుట నుంచి తప్పుకొనవలెననియు విజ్ఞతతో వెలిగింపబడిన పాశ్చాత్య సంస్కృతి ఆశిస్తుంది. ప్రాచీన ప్రపంచంలో, వ్యక్తి మరియు సందేశము చాలా సన్నిహితంగా సమలేఖనములో ఉంచబడినవి.

**వచనము 10.** వారు తప్ప మరెవ్వరును అధికారులు కారన్నట్టుగా అబద్ధ బోధకులు తమ్మునుతాము ఎంచుకున్నారని పేతురు మొదటిసారి నిర్దిష్టంగాను, కచ్చితంగాను చెప్పగలిగాడు. వారు **తెగువగలవారు** మరియు **స్వేచ్ఛాపరులునై** యుండిరి. పాపము యొక్క ప్రారంభానికి స్వయం సమృద్ధియైన అహంకారము సరిపోతుంది. ఇతర విషయాలతో పాటుగా, ఒకడు తన సహోదర సహోదరీల నుంచి నేర్చుకోడానికి వాడు వినయము గల మనస్సు కలిగియుండుట దైవభక్తికి ఆవశ్యకమై యున్నది. బైబిలు మరియు వివేకవంతులు, మరియు వారిని సరైన మార్గములో నడిపించడానికి ఎక్కువ పరిపక్వత చెందిన క్రైస్తవులు ఇచ్చుచుండిన ఆదేశములను తృణీకరిస్తూ, దేవుని నుంచి వారికి లభించినవని చెప్పుకొనుచుండిన సొంత "ప్రత్యక్షతలపై" ఆధారపడటానికి పేతురు రెండవ పత్రికలోని అబద్ధ బోధకులే ఆఖరివారు కారు.

వారి "తెగువకు" మరియు "స్వేచ్ఛాపరత్వముతో కూడిన" మార్గములకు సంబంధించిన ఒక ఉదాహరణముగా, అబద్ధ బోధకులు **మహిమలను దూషింప వెరువక యున్నారని**

పేతురు ప్రకటిస్తున్నాడు. ఈ చివరి పదజాలము యొక్క అనువాదములు చెప్పుకోదగినంతగా వెవ్వేరై యున్నవి. NRSVలో, "మహిమాన్వితమైన వారి గూర్చి అపవాదులు పలుకడానికి వారు వెరువరు" అని అనువదింపబడి యున్నది. NIVలో, "స్వర్గలోక వాసులను దూషించడానికి ఈ మనుష్యులు భయపడుట లేదు" అని వ్రాయబడి యున్నది అక్షరార్థముగా చూచినట్లయితే, "మహిమలను దూషించినప్పుడు వారు భయముతో వణకరు" అనేది గ్రీకు అనువాదమవుతుంది. ఈ "మహిమలు" ఏమైయున్నవి? "మహిమ" (*doxa*) అనే మాట బహువచనములో అరుదుగా అగుపిస్తుంది. అది స్వర్గలోక సంబంధులను సూచింపవచ్చు, కాని అదేమీ ఆవశ్యం కాదు. కొన్ని సందర్భములలో అది ప్రసిద్ధికెక్కిన ప్రజల విషయంలో వాడబడుతుంది. 1 పేతురు 1:10-11లోని బహువచనం, మహిమగల విషయాలను సూచించుచున్నట్లు అగుపిస్తుంది. అబద్ధ బోధకులు అపొస్తలుల మరియు సంఘములోని ఇతర నాయకుల అధికారమును దూషించారని బహుశా పేతురు చెప్పుచుండవచ్చు. ఈ "మహిమలు" దేవదూతలను కాదు, కాని సంఘములో గౌరవప్రదమైన నాయకత్వ హోదాలలో ఉన్న వారిని సూచిస్తున్నాయని సంబంధిత సందర్భం తర్కిస్తుంది. సంఘము "క్రీస్తు యేసే ముఖ్యమైన మూలరాయియై యుండగా, అపొస్తలులును ప్రవక్తలును వేసిన పునాది మీద కట్టబడియున్నదని" పౌలు చెప్పుచున్నాడు (ఎఫెసీయులకు 2:20). క్రీస్తు తన వాక్యమును అప్పగించిన సంఘ నాయకులకు వారు మర్యాద ఇవ్వకపోవడమనేది అబద్ధ బోధకులతో వచ్చిన సమస్యయై యుండింది. దేవదూతలు తరువాతి వచనములో పేర్కొనబడి యున్నారు, 10 వచనంలో కాదు.

**వచనము 11.** అబద్ధ బోధకులు దేవదూతల సహితం నిరాకరించిన ప్రత్యేక ఆధిక్యతలను తమపై వేసుకున్నారు. వారు సంఘములోని ఆత్మసంబంధమైన నాయకులను ధిక్కరించారు, కాని **దేవదూతలు వారి కంటె మరి అధికమైన బలమును శక్తియు గలవారైనను, ప్రభువు ఎదుట వారిని దూషించి వారి మీద నేరము మోప వెరతురు.** తర్కము అల్పమైన విషయాల నుంచి అధికతమమైన విషయాల దిశగా వెళ్తుంది.[8] ధిక్కారముతో కూడిన ఇటువంటి తీర్పును తెచ్చి దేవదూతలు దోషయుక్తమైనవారైనట్లయితే, అబద్ధ బోధకుల దోషం యింకెంత అధికమైనదై యుంటుంది? 2:4 తరువాత దేవదూతలు పేర్కొనబడుట ఇదే మొదటిసారి, అపొస్తలత్వ అధికారమును వ్యతిరేకించుచుండిన అబద్ధ బోధకుల మొండి అహంకారమును సోదాహరణంగా చిత్రీకరించడానికి వారు పరిచయం చేయబడ్డారు. 2:9-10లోని "మహిమల"పై వారి ప్రభావమేమియు లేదు.

"మరి అధికమైన" అనేది ఒక తులనాత్మకమైన పదమై యున్నది, కాని తన పాఠకులు దేవదూతలను ఎవరితో పోల్చవలెనో అనేది స్పష్టంగా లేదు దేవదూతలు "మహిమల" కంటె మరి అధికమైన "బలమును శక్తియు" గలవారై యుండిరా? వారు సంఘములోని నాయకుల కంటె అధికమైన వారై యుండిరా, లేక అబద్ధ బోధకుల కంటె అధికమైనవారై యుండిరా? దేవదూతలే అబద్ధ బోధకుల కంటె అధికమైనవారై యుందురని చెప్పాల్సిన అవసరమే లేకపోగా, బహుశా పేతురు భావం ఇదే అయియుంటుంది. ఈ పోలిక సంఘ నాయకులపై దేవదూషణతో కూడిన నిందలు మోపుచుండిన అబద్ధ బోధకుల అనాలోచిత ప్రవర్తనను నొక్కివక్కాణిస్తుంది.

దేవదూతలు "ప్రభువు ఎదుట వారి మీద నేరము మోప వెరతురని" చెప్పినప్పుడు పేతురు

ఎవరి గూర్చి ప్రస్తావించుచుండెను? ప్రస్తావింపబడుతున్న "వారు" అనే సర్వనామము యొక్క విభిన్న అర్థములు, 2:9-10లో "మహిమలు" ఏమైయుండవచ్చునో యని గురింపబడుటపై ఆధారపడి యున్నది. మనము NASB అనువాదమును అనుసరించినట్లయితే, "మహిమలు" దేవదూతలకు సంబంధించిన జీవులను సూచిస్తున్నాయని మనము పరిగణించినట్లయితే, "వారి"కి ముందున్న పూర్వాంశము అబద్ధ బోధకులను గూర్చినదవుతుంది. "ధిక్కారముతో కూడిన తీర్పులను దేవదూతలే తమంతటతాముగా తేసుకరానప్పటికిని, దేవదూతలకు సంబంధించిన మహిమలను ధిక్కరించడానికి అబద్ధ బోధకులు సంకోచించలేదనేది" ఇందులోని అవగాహనయై యున్నది. ఏదియేమైనా, "మహిమలు," మనము నమ్ముతున్న రీతిగా, సంఘనాయకులై యున్నట్లయితే, దానిలోని అవగాహన ఈ విధంగా ఉంటుంది, "సంఘనాయకులకు విరోధముగా దేవదూతలు ధిక్కారముతో కూడిన తీర్పును తీసుకరానప్పటికిని, సంఘనాయకులను ధిక్కరించడానికి అబద్ధ బోధకులు సంకోచించరు."

**వచనము 12.** అపొస్తలుడు ఇప్పటి వరకు అదిమియుంచుచుండినది, బహుశా యూదా పత్రికలోని సమానాంతర వాక్యభాగములో తప్ప బైబిలులో దీనికి సమానమైనది మరెక్కడనూ లేని కఠినమైన, తిట్టుచుండినట్లున్న భాషను ఇప్పుడు అబద్ధ బోధకులకు విరోధంగా ఒక్కుమ్మడిగా కురిపిస్తున్నాడు. అబద్ధ బోధకులు అతని యెడల మరియు ఇతర సంఘ నాయకుల యెడల చేసిన అదే పనిని ఇప్పుడు పేతురు వారి యెడల ఆయన ఇంతకు క్రితమే వారిని ఖండించినట్లు ఖండించుచుచుండెనన్నట్టు అగుపిస్తుంది. ఆయన వారికి విరోధంగా వారిపై ధిక్కారంతో కూడిన తీర్పులను మోపాడు. ఈ అబద్ధ బోధకులు **వివేకశూన్యములగు మృగములవలె** ఉండిరని పేతురు చెప్పుచున్నాడు. **వారు పట్టబడి చంపబడుటకే స్వభావసిద్ధముగా పుట్టిన ప్రాణులై** యుండిరి. పేతురుకైతే అబద్ధ బోధకుల ప్రోత్సాహకము, వారు సమర్థించుకొనుచుండిన నడవడి, మరియు వారి బోధల్లోని సారము వేరుపరచబడజాలనివై యుండెను. వారు ఏమైయుండిరో, వారు ఎటువంటి పరిణామములు కలుగజేయుచుండిరో, వారిని మొత్తంగా ఆయన అంచనా వేసాడు. తలబిరుసుతనంతో, వారు తర్కమునే వదిలిపెట్టారు. వారు పనికిమాలిన ప్రాణులైయుండినందుకు వారిని ప్రతిఘటించడమే వారితో వ్యవహరించడానికి మిగిలిన ఒకే ఒక మార్గమై యుండింది. హేతువు నిరర్థకమయ్యింది. వారు ఆటవిక మృగములై యుండిరి గనుక వారిని బలాత్కరించు బలమే వారికి తెలిసిన విషయమై యుండింది. వారి విషయంలో ఎటువంటి చతురతయైనను లేకుండింది. వారు తమ సొంత భోగభాగ్యాలనే ప్రయోజనపర్చుకున్నారు.

నూతన విశ్వాసులుగా ఎదుగుచూ, సందేహాలకు సరిపడు సమాధానములను వెదకుచుండువారిని బతిమలాడుతూ వారితో ఒకరు వాదించ వలసిన సమయములు, సందర్భములు ఉన్నాయి. విశ్వాసంలో ఎక్కువ పరిపక్వత చెందినవారు "అగ్నిలో నుండి లాగినట్టు" (యూదా 23) లాగినప్పుడు కొందరు రక్షింపబడుదురు, పేతురు ఘర్షణ పడుచుండిన అబద్ధ బోధకులు వారి తీరుగుబటుతనములో గట్టిగా స్థిరపడిపోయారు. విశ్వాసము కోరుచుండిన పవిత్రమైన సంగతుల సందర్భంలో, **తమకు తెలియని విషయములను గూర్చి దూషించుచు** వారు పరిహాసం చేసారు. విచ్చలవిడితనముతో కూడిన జీవిత విధానమును వారు దురహంకారంతో సమర్థించారు, అది నిర్బంధముల శూన్యమై యుండింది. వారు ఎంపికచేసుకొనిన ఆట స్థలంలోనే, హేతువనేది పూర్తిగా వదిలిపెట్టబడిన

చోటనే, వారిని ప్రతిఘటించడం తప్ప చేసేదేమీ లేకుండింది. అంత్య దినాన, ప్రభువు తిరిగి వచ్చినప్పుడు, "స్వభావసిద్ధముగా పుట్టిన ప్రాణులు," లేదా "వివేకశూన్యములగు మృగములు" (KJV), నశిస్తారు. అదే సమయంలో అబద్ధ బోధకులు **తాము చేయు నాశనముతోనే తానే నాశనము పొందుదురు**. వారు సంఘాల్లో ఉపద్రవము కలుగజేసినప్పటికిని, వారి తంతం మాత్రం నిశ్చయమైనదై యుండింది.

**వచనము 13.** ఈ వచనంలోని పదాది పదం మనకు అదజేయబడిన గ్రీకు క్రొత్త నిబంధన యొక్క ప్రాచీన చేతి రాత ప్రతుల్లో భిన్నంగా ఉన్నది. KJV బైబిల్ *komioumenoi* వాచనమును అనుసరిస్తూ దానిని ఇలా అనువదించుచున్నది, "గనుక దుర్ణీతికి తగిన ప్రతిఫలము పొందుదురు." *Adikoumenoi* వాచనము గూర్చిన శ్రేష్ఠమైన నిదర్శనమున్నదని అత్యధిక మూల గ్రంథ పాఠములుకు సంబంధించిన పండితోత్తములు నమ్ముదురు. ఈ రెండవ వాచనమును అనుసరిస్తూ. NASB బైబిల్ అబద్ధ బోధకులు **చేసిన కీడుకు ప్రతిఫలలముగా కీడును అనుభవించుచుండిరని** రూఢిపర్చుచున్నది.[9] కీడును అనుభవించుట చేసిన కీడును ప్రతిఫలమై యుండుననేది ఆసక్తికరమైన ఆలోచనయై యున్నది. చేసిన పాపమునకు ప్రతిఫలమును అనుభవించకుండా, అది ఈ లోక జీవితంలోనైనా సరే, ఏ ఒక్కరైనను తప్పించుకొనజాలరని అది సూచిస్తుంది.

ఇతరులకు హాని లేదా అవమానం కలిగిస్తూ తాము భోగభాగ్యాలను అనుభవించడానికి వెదతువారు, సత్యసంధత్వము, వ్యక్తిగత నిజాయితీ, మరియు నియమము అంతగా విలువలేనిదై యున్నవారు, వారు తమ జీవితంలో ప్రథమ ప్రాధాన్యతగా ఎన్నుకొనిన మేలైన సమయములను నష్టపోడానికి ఉన్ముఖులై యుందురు. అతిగా చర్చింపబడుతున్న మోషే ధర్మశాస్త్రంలోని వాక్యభాగంలో, "... మీ పాపము మిమ్మును పట్టుకొనును" అని వ్రాయబడి యున్నది (సంఖ్యాకాండము 32:23). ఈ వచనము, "పాపమునకు శిక్ష పాపమే" అని చెప్పుచున్నట్లున్నది – ఇది పేతురు ఆలోచనకు ఎంతో దూరంలో లేదు. అదుపు లేకుండా ఆహ్లాదకరమైన భోగభాగ్యాల వెంటబడువారిని చివరకు అది దౌర్భాగ్యం మరియు నాశనమను బాటలో పరుగులు తీయిస్తుంది. పాపము స్వయం నాశనకారి. ఒకని ప్రవర్తన వానికి జీవము నిస్తుందా లేక వాని మరణముగా పరిణమిస్తుందా యను తీరు ననుసరించి, దేవుడు అట్టి ప్రవర్తనను ప్రశంసిస్తాడు లేదా నిషేధిసాడు. వ్యతిరేకార్థకంగా చెప్పుకొన్నప్పుడు, పాపము చపలచిత్తుడైన దేవుని ద్వారా ఇవ్వబడు నిర్హేతుకమైన ఆదేశముల యొక్క ఫలితం కాదు. తప్పుచేయువారు, ఒక చిన్న బిడ్డ నవ్వినప్పుడు అంతగా ఆనందించని, దయగల కార్యము చేసినప్పుడు ఎక్కువ సంతృప్తిచెందని ప్రజలగుటకు ప్రవృత్తులై యుంటారు. సుఖసౌఖ్యాల వెంటబడుచుండు ప్రక్రియలో, తమంతట తాము మరియు వారు ఇతరులతో కలిసికొనువారి విషయంలో, వారు బొత్తిగా దౌర్భగ్యులగుదురు. వారు "కీడుచేసినందుకు దాని ప్రతిఫలముగా కీడును" అనుభవిస్తున్నారంటే అందులో ఆశ్చర్యమేమీ లేదు.

అబద్ధ బోధకులు తమకు తానే బొత్తిగా పాడుచేయు పర్యవసానములను కలిగించుట మాత్రమేగాక, క్రీస్తు శరీరమును సహితం అవినీతిమయం చేసే ప్రవృత్తిగలవారగుదురు. దేవుడు విమోచించిన వారితో కలిసిమెలిసి యుంటూ, వారు **కళంకములును నిందాస్పదములునై, తమ ప్రేమ విందులలో మీతో కూడ అన్నపానములు పుచ్చుకొనుచు, తమ భోగముల యందు సుఖించుదురు.** తన పాఠకులు అబద్ధ బోధకులను బట్టబయలు

చేయకుండుటయే గాక వారి నుంచి తమ్మును తాము వేరుచేసికొనందుకు అపొస్తలుడు వారిని కోపముతో గద్దిస్తున్నాడు. REB బైబిల్ లోని అనువాదం ఆకర్షణీయమైనదిగాను ఆదిమ గ్రీకు భాషకు న్యాయం చేకూర్చునదిగాను ఉన్నది: "పట్టపగలే తప్పతాగి తందనాలాడుట యే వారి దృష్టిలో సుఖానుభూతియై యున్నది; భోజనపు బల్ల యొద్ద వారు మీతో కూడ కూర్చుండునప్పుడు మీ మధ్య వారు అందవికారమైన కళంకమైన యుందురు, ఎందుకనగా వారు తమ మోసములందు హద్దు మీరి ఆనందించుదురు."

పాపములో రాత్రి వేల మునిగితేలినా లేదా పాపమును పట్టపగలే అభ్యసించినా, నాశనము కలుగజేయుటలో పాపము తక్కువైనదేమీ కాదు, కాని పట్టపగలు అభ్యసింపబడు పాపము లజ్జాకరమైన, మొద్దుబారిన వశీకరణమవుతుంది. మద్యముతో మత్తెక్కియుండుట మరియు దానికి సంబంధించిన సకల విషయాలు రాత్రి వేళ సంచరించు జీవులకు సంబంధించినవై యున్నవి (1 థెస్సలొనీకయులకు 5:7 చూడుము). దీనికి వ్యతిరేకార్థకము మరియు నిర్మాణాత్మకమునైన కోణమున్నది. పాపములో అతిలాలసత్వంగా ఆనందానుభూతిచెందు వాడు సిగ్గునొందినంత వరకు, సిలువను గూర్చిన వార్తతో వానిని సంధించవచ్చు. **ఒకనాటి సుఖానుభవము సంతోషమని యెంచుకొనువారు** సిగ్గును ఏనాడో (చిన్నప్పుడే) విడిచిపెట్టేసారు. ఒకని ప్రోత్సాహకము ఆధారంగా, పాపమును దాచిపెట్టుట వానికి ఒక ఆశాకిరణమై లేదా వాని వేషధారణను సూచించు బ్యాడ్జీయై యుండవచ్చు. ఒకడు తాను చేసిన పాపమునకు పరితాపముతో సిగ్గునొందుచున్నవాడై నూతన సృష్టిగా మారవలెనని ఆశించుటనుబట్టి వాడు పాపమును దాచిపెట్టవచ్చు. వానికి నిరీక్షణ కలదు. మరొకడు అయియుండవలెనని వాడాశించని విధంగానే మార్పులేకుండా అయియుండు విషయమై ప్రశంసలను కోరుకొనుటనుబట్టి వాడు పాపమును దాచిపెట్టవచ్చు. వీనికి వేషధారుని ప్రతిఫలము లభిస్తుంది.

అనేక అనువాదములు, NASB అనువాదంతో సహా, ఈ వచనములో మూల గ్రంథ పాఠమునకు సంబంధించిన రెండవ వైవిధ్యమును గుర్తిస్తున్నాయి. కొని చేతిరాత ప్రతులు, "మోసములు" (*apatais*) అని పఠించుటకు బదులుగా "ప్రేమ విందులు" (*agapais*) అని పఠిస్తున్నాయి. రెండవది స్పష్టంగా యూదా 12లో గల వాచనమై యున్నది. ఈ వచనమును మనము "మోసములు" అని తీసుకున్నప్పటికిని, పేతురు మనస్సులో అందరు కలిసి పాలుపంచుకొనుచు ఆరగించు విందు సందర్భం ఉండియుండవచ్చు. భోజనములో పాలుపంచుకొనుట, ఉల్లాసవంతమైన హృదయాలు సహవాసంగా వేడుక చేసికోడానికి ప్రజలు పాటించు అత్యధిక సార్వత్రికమైన విధానమై యున్నది. దురదృష్టవశాత్తు ఇటువంటి సహవాసములు దూషణగా దిగజారిపోవచ్చు. 1 కొరింథీయులకు 11:20, 21లో పౌలు ఒక విధమైన దూషణను పేర్కొన్నాడు. పేతురు మరొక దూషణకో వ్యవహరించాడు. ప్రభువును ఘనపరచవలెనని చైతన్యవంతముగా వెదకువారు పాల్గొను ఒకే భోజనపు బల్ల యొద్దకు దుర్మార్గులు, విశృంఖలమైన జీవితం జీవించువారు ఆహ్వానింపబడినప్పుడు, భోజనపు బల్ల యొద్ద ఉండువారందరు కూడా వారితో కలిసి వారి రంగునే అంటించుకోడానికి ఉన్ముఖులగుదురు. పాపమును అంగీకరించుట, దాని విషయంలో ఎటువంటి ఆక్షేపణనైనను లేవదీయకుండు, దానిని ఆమోదించడమే అవుతుంది. సంఘములో పాపము సహింపబడినప్పుడు, క్రీస్తును కలిగియున్నవారు పరిశుద్ధతకు సంబంధించిన సత్యమును

లోకమునకు ప్రకటించజాలరు. క్రీస్తునకు వెలుపల నున్నవారు వికటాట్టహాసం చేస్తారు; విశ్వాసంలో బలహీనులైన సంఘ సభ్యులు అల్పబుద్ధిగలవారై పాపము వలన వచ్చు వరణముతో సరసాలాడుదురు.

**వచనము 14.** "అబద్ధ బోధకులు" అని ఆయన వర్ణించిన వారికి పిలుపునిచ్చుటతో పేతురు ఈ విభాగాన్ని మొదలుపెట్టాడు. అట్లయినను ఆయన దృష్టి అంతా వారి బోధలపై కాదు, కాని వారి గుణశీలము మరియు వారి నడవడిపై కేంద్రీకరింపబడింది. వారు **వ్యభిచారిణిని చూచి ఆశించుచు పాపము మానలేని కన్నులుగలవారై** బొత్తిగా దిగజారిపోయినవారై యుండిరి. సంబంధిత అనువాదం ఉండినప్పటికిని, అపొస్తలుడు "వ్యభిచారము" (*moicheia*) అనే మాటకు మామూలు పదమును ప్రయోగించలేదు, అయినా అతని అవగాహన అదే అయియుండవచ్చు. అక్షరార్థంగా, వారి కన్నులు "వ్యభిచారిణితో (*moichalis*) నిండియుండెనని" ఆయన చెప్పుచున్నాడు.

పేతురు ప్రయోగించిన పదమును మనము గంభీరంగా పరిగణించినట్లయితే, అబద్ధ బోధకులైన వీరికి ఒక స్త్రీని లైంగిక సంభోగ ఇష్టసిద్ధికి తగిన వస్తువుగా ఎలా చూడాలో మాత్రమే తెలియును గాని మరొకటి తెలియదని ఆయన చెప్పుచుండెనని స్పష్టమవుతుంది. నేడు ఆశ్లీల చిత్రములను నిర్మించుచున్న వారిలో కొందరి వలె లేదా ఇట్టి బూతు బొమ్మలను చూచి ఆనందించువారి వలె, ఒకడు ఆమెతో అర్థవంతమైన సంబంధమును ఆనందంగా అనుభవించగల ఒక వ్యక్తిగా వారు స్త్రీని దృష్టించలేదు. దానికి బదులుగా ఆమె, ఉపయోగించుకొని, ఆ తరువాత ఊరవతల పారవేయబడే ఒక వస్తువై యుండింది. అబద్ధ బోధకుల వలె ఉండువారు ఒక స్త్రీతో అనురాగసహితమైన, అనుగ్రహించునదైన, మరియు ఆనందంగా అనుభవించునదైన సంబంధం కలిగియుండుటలో అసమర్థులైయుండు ఒక నిర్దిష్ట క్షణాన్ని ఎదుర్కొంటారు. వారు "ఎన్నడైనను పాపము చేయకుండా ఉండజాలరు."

ఏదో ఒక స్థాయిలో అది ఆకర్షణీయమైనదై యుంటే తప్ప, పాపము ఒక శోధనయై యుండదు. అధిక సంఖ్యాకులు, స్త్రీలు మరియు పురుషులు, లైంగిక సంభోగ సంతృప్తినిచ్చు పవిత్రము మరియు సామాన్యమైన ఆకర్షణను వారిలోనే కనుగొనగలరు. అబద్ధ బోధకులు **అస్థిరులైనవారి మనస్సులను** మరులుగొల్పుటకు సమర్థవంతులై యుండుటలో ఆశ్చర్యమేమియు లేదు. **మరులుగొలుపు** (*deleazō*) అని అనువదింపబడిన పదము క్రొత్త నిబంధనలో ఇచ్చట మాత్రమే, 2:18లో, మరియు యాకోబు 1:14లో ప్రయోగింపబడింది. "ఎర చూసి ఉచ్చులో చిక్కించుకొనుట" అనేది దీని అర్థమై యున్నది. చేపలు పట్టేవాడు చేపలకు ఎరను ఆశచూపించు విధంగా, ఆత్మసంబంధంగా అపరిపక్వత చెందిన వారిని అబద్ధ సులభంగా మరులుగొల్పారు. తప్పించుకోడానికి వారికి మనస్సురాని జీవిత విధానంలో వారు చిక్కుబడిపోయారని ఏదో ఒక నిర్దిష్ట సమయంలో మరులుగొల్పబడినవారు కనుగొంటారు. క్రీస్తు శరీరములో అవినీతిని చులకనగా పరిగణిస్తూ, సులభంగా సహించినప్పుడు అది "కొరుకు పుండు ప్రాకినట్టు" ప్రాకిపోగలదు (2 తిమోతి 2:17), గనుక అప్పటికే దానిని తొలగించుటకు సమయం మించిపోయినందువలన క్రైస్తవులు ఈ విషయాన్ని అంతగా పట్టించుకొనక ఆ తరువాత అసలు సమస్యనే అలక్ష్యముచేయవచ్చు. లైంగీక సంబంధ దుర్నీతి మరియు పాపమునకు ప్రత్యామ్నాయంగా క్రీస్తును పోలిన జీవిత విధానమును లోకము యెదుట ప్రదర్శించడానికి బదులుగా, సరైనవి కాని సంగతులకు

తన న్యాయసమ్మతమును తెలియజేస్తూ అందుకు ఆమోద ముద్రవేయడానికి, సంఘము కేవలము ఒక రబ్బరు స్టాంపువలె తయారవవచ్చు.

అబద్ధ బోధకులు వారి స్వప్రయోజనకరమైన స్వభావాన్ని ఇతర విధానాల్లో చూపించారు. వారు **లోభిత్వమందు సాధకము చేయబడిన హృదయముగలవారై** యుండిరి. తారతమ్యాలు మరియు సరిసమానత్వముల ఆవిష్కరణను జోసీఫస్ కయీనుకు అరోపించాడు. వాటి వలన అతడు తన సాటి వయస్కులలో లోభిత్వమును పురికొల్పాడు.[10] క్రీస్తు మార్గమునకు ఎంతో భిన్నంగా, వారి లోభిత్వము ద్వారా, అబద్ధ బోధకులు **శాపగ్రస్తులు** అయ్యారు. ప్రాటీన ప్రపంచంలో, అంతేగాక ఆధునిక లోకంలో కూడ, స్త్రీపురుష సంయోగము మరియు డబ్బు, స్వార్థప్రయోజనాల కోసం కొల్లగొట్టునది మరియు దూషణకరమగు ప్రవర్తన వెనుక నుండి ప్రోద్బలము నిచ్చుచుండిన, మరియు ఇచ్చుచున్న శక్తులై యుండినట్లు / యున్నట్లు అగుపిస్తుంది. “Gymnasium” అనే ఆంగ్ల పదము యొక్క మూలములు “శిక్షణ ఇవ్వబడిన” అని అనువదింపబడిన గ్రీకు పదములో (*gumnazō*) కలవు. అబద్ధ బోధకులు తమ్మును తాము సమాళించుకున్నారు; తమ్మును తాము పూర్తిగా తమ కోరికలను తీర్చుతూ సంతృప్తినిచ్చు అభిరుచులకు అప్పగించుకున్నారు. ఇట్టి కోరికను సంతృప్తికరంగా తీర్చుకొనడానికి డబ్బు ఒక చక్కని సాదనమయ్యింది.

**వచనము 15.** వారు **తిన్నని మార్గమును విడిచిపెట్టి దారితప్పిపోయారని** పేతురు చెప్పుట ద్వారా, అబద్ధ బోధకులు యోగ్యమైన ప్రోత్సాహకముల నిమిత్తమై క్రైస్తవ జీవిత పయనమును మొదలుపెట్టారని ఆయన సూచిస్తున్నాడు. హుమెనైయు మరియు అలెక్సంద్రు (1 తిమోతి 1:19, 20) వలె, వారి విశ్వాసమును వారు భ్రష్టుపట్టించుకున్నారు. క్రీస్తును అంగీకరించుట, బాప్తిస్మమందు ఆయనను ధరించుట, మరియు విమోచింపబడినవారిలో తనను తాను లెక్కించుకొనుట ఎన్నటికిని చాలదు. లక్ష్య సాధన కోసమైన పట్టువిడవని తదేక దీక్ష జీవమునకు దారి తీస్తుంది. స్పష్టముగా, సిరిసంపదల వంచనత్వము లోకమునకు ఊపిరాడనీయకుండునట్లు ఈ అబద్ధ బోధకులు అనుమతించారు; వారు నిష్ఫలులయ్యారు (మత్తయి 13:22). అక్షరాలా వారు “తిన్నని మార్గమును” విడిచిపెట్టారని గ్రీకులు చెప్పుచుండిరి. జీవమునకు పోవు మార్గము ఇరుకైనది మరియు అది సంకుచితమైనదని యేసు హెచ్చరించాడు (మత్తయి 7:14). అబద్ధ బోధకులు విశాల మార్గమునే ఇష్టపడ్డారు. లోభిత్వము వలలో చిక్కుకొనినవారై, వారు **బెయోరు కుమారుడైన బిలాము పోయిన మార్గమునుబట్టి** త్రోవతప్పింపోయారు. అది అనేకులు నడుచుట వలన గట్టిపడిన నేల గల బాట అయ్యింది.

బిలాము కథ సంఖ్యాకాండము 22వ అధ్యాయంలో మొదలవుతుంది. బాలాకు, మోయాబు దేశమును పరిపాలించుచుండిన రాజు, దాదాపుగా తన ఇంటి వాకిటనే అన్నట్టుగా మోయాబు మైదానములలో దిగిన ఇశ్రాయేలీయులకు భయపడిపోయాడు. కాబట్టి ప్రవక్తయైన బిలాము వచ్చి ఇశ్రాయేలీయులను శపించవలసినదను మనవిని తన మనుష్యుల చేత ప్రవక్తకు అందజేసాడు. దేవుని దీవెనలు లేకుండా తానేమియు చేయలేడని బిలము ప్రత్యుత్తరమిచ్చాడు. ఆయన ఇశ్రాయేలు ప్రజలను దీవించాడని దేవుడు బిలామునకు తెలియజేసాడు; గనుక తాను వెళ్లవద్దని సెలవిచ్చాడు. ఇంతటితో విషయమంతా ముగిసినట్లుయ్యింది, కాని బాలాకు అతని మందర ఉండిన పరిస్థితిని భిన్నంగా అంచనా

వేసాడు. ప్రజల్లో కదలిక కలిగించేదేమిటో, వారిని మభ్యపెట్టి మరులు గొలిపేదేమిటో కనిపెట్టేసాడు: డబ్బు మరియు అధికారము. బిలము యింకా ఎక్కువ కోసం తన చేతులు చాచుచుండెను. కాబట్టి బాలాకు ఇతర వార్తాహరులను, ఇదివరకటి కంటె ఎక్కువ డబ్బు ఇవ్వబడునను వాగ్దానములతో, ఇంతకు మునుపటి కంటె ఘనులైనవారిని, అంపించాడు. ఈ సమయంలో ప్రవక్త, నా సమాదానము నీకు లభించినట్టే, ఇంతకు మునుపటి కంటె ఘనులైనవారిని, అంపించాడు. ఈ సమయంలో ప్రవక్త, "నా సమాధానము నీకు లభించినట్టే. నేను వెళ్లకూడదని దేవుడు నాకు సెలవిచ్చాడని" చెప్పవలసిన యుండెను. కాని దానికి బదులుగా, బిలాము తన మనస్సులో చపలచిత్తుడైపోయాడు. ఇదే సదవకాశమనుకున్నాడు. డబ్బు అతన్ని ఆకర్షించింది. కాబట్టి దేవునికి ఒకసారి ఎందుకు నచ్చజెప్పకూడదనుకున్నాడు. దేవుని దగ్గరకు మరొక మనవితో మరొకసారి వెళ్లాడు. అందుకు దేవుడు, "లేచి వారితో వెళ్లుమని" సెలవిచ్చాడు. పేతురు తన పత్రికలో సంబోధించుచుండిన అబద్ధ బోధకుల వలె, బిలాము లోభిత్వము చేత ప్రోద్బలము పొందాడు. ఐహిక కోసం మతమును ఉపయోగించుకొనువారికి బిలాము ఒక నమూనాయై యుండెను.

బిలాము అబద్ధ బోధకులకు మరొక విధంగా కూడ ఒక మంచి నమూనాయై యుండెను. ఇశ్రాయేలు ప్రజలను శపించుటలో బిలాము విఫలుడయ్యాడు. దేవుడు వారిని ఆశీర్వదించాడు గనుక అతడు వారిని శపించలేకపోయాడు. ఇంకా, బిలాము మొత్తానికే విఫలుడు కాలేదు. అతడు రాజైన బాలాకునకు ఒక మంచి సలహా ఇచ్చాడు. మోయాబు దేశస్థులు పాటించుచుండిన విగ్రహారాధనా విధానములను ఇశ్రాయేలీయులు కూడ పాటించునట్లు బాలాకు చేయగలిగినట్లయితే, దేవుడు వారిని కోపగించుకొనునని చెప్పాడు. బాలాకు వారిని మరులుగొలుపగలిగాడు. బాలాకు బిలాము సలహాను చక్కగా పాటించాడు, తత్ఫలితంగా ఇశ్రాయేలీయులు బయల్పెయోరులో పాపము చేసినవారయ్యారు. గనుక వారిలో అనేకులు చచ్చిరి (సంఖ్యాకాండము 25:1–9). అటుతరువాత, యుద్ధములో చెరపట్టబడిన స్త్రీలను కొల్ల సొమ్ముగా ఇశ్రాయేలీయులు ఉంచుకొన దలచారు, కాని మోషే అందుకు ఆక్షేపించాడు, "ఇదిగో బిలాము మాటనుబట్టి పెయోరు విషయములో ఇశ్రాయేలీయుల చేత యెహోవా మీద తిరుగుబాటు చేయించినవారు వీరు కారా?" అన్నాడు (సంఖ్యాకాండము 31:16). స్త్రీ పురుష సంభోగ సంబంధముల దుర్నీతితో బిలాము ఇశ్రాయేలీయులను శోధించుటలో సఫలీకృతడయ్యాడు. గనుక అతడు లోభిత్వము మరియు అతిలాలసత్వమునకు సంకేతమై యుండెను, ఈ రెండును పేతురు ఘర్షణపడుచుండిన అబద్ధ బోధకులలో అగుపించాయి.

బిలాము తన స్వభావమునుబట్టి ఇతరులను ఇట్టే ఆకర్షించుకొనగలడు. అతడు క్రొత్త నిబంధన కాలము నాటి యూదులను గూర్చి తరచుగా చర్చించుచుండెను. బిలాము యూదుడు కాడు; దేవుడు వారిని ఐగుప్తులో నుంచి వెలుపలికి రప్పించి వారితో వాగ్దానము చేసినవారిలో అతడు లేడు. అట్లయినను, బిలాము దేవునికి ప్రార్థిస్తూ ఆయనను యాహ్వే అనే పేరుతో, దేవుడు ఇశ్రాయేలీయులకు తనను తాను బయలుపర్చుకొని వారితో నిబంధన చేసిన నామముతో, ఆయనను సంబోధించుచుండెను. నిజమైన ఒక్కడే దేవునిని ఇశ్రాయేలీయులు మాత్రమే గాక బిలాము వలె ఇతరులు యింకెందరు ఆరాధించారో అని ఒకరు ఆశ్చర్యపడవచ్చు.

చివరకు, దేవుని ప్రవక్తగా కాదు, కాని వేలంపాటలో అత్యధిక మొత్తం చెల్లించినవానికి అమ్ముడుపోయినవాడనే పేరుతో బిలము బహు బాగా ప్రసిద్ధికెక్కిన వాడయ్యాడు. ఫిలో, మొదటి శతాబ్దమునాటి యూదుడు, ఆగుప్తులోని అలెగ్జాంద్రియాలో నివసించినవాడు, ప్రవక్త నోట ఈ క్రింది మాటలను ఉంచుట ద్వారా, బిలాము బుద్ధిహీనతను సోదాహరణంగా చిత్రీకరించాడు,

> దేవుడు మానవుడై యున్నట్టుగా అబద్ధమాడడు, సరికదా మనుష్య కుమారుడై యున్నట్టుగా ఆయన తన ఉద్దేశములను మార్చుకొనడు. ఆయన ఒక పర్యాయము సెలవిచ్చిన మీదట, ఇచ్చిన మాట మీదనే నిలబడువాడై యున్నాడు కాడా? సంపూర్తిగా సంభవింపని ఏ సంగతినైనను ఆయన ఎన్నడును సెలవియ్యడు, ఏలయనగా అయన నోటి మాటయే ఆయన చేయు క్రియయై యున్నది. నేను నిజముగా, ఈ దేశమును దీవించడానికే ఇచ్చటికి తీసికొనిరాబడ్డాను, దానిని శపించడానికి కాదు.[11]

పెర్గములో ఉన్న సంఘమునకు, యేసు ఇలా సెలవిచ్చాడు,

> ఆయినను నేను నీ మీద కొన్ని తప్పిదములు మోపవలసి యున్నది, అవేవనగా, విగ్రహములకు బలియిచ్చిన వాటిని తినునట్లును, జారత్వము చేయనట్టులను, ఇశ్రాయేలయులకు ఉరి యొడ్డుమని బాలాకునకు నేర్పిన బిలాము బోధను అనుసరించువారు నీలో ఉన్నారు (ప్రకటన 2:14).

**వచనము 16.** 2:12లో, పేతురు అబద్ధ బోధకులను “వివేకశూన్యములగు మృగములతో” పోల్చాడు. వాటిలో కనీసం మూగవోయిన ఒక్క జంతువైనా ఉన్నదని, బిలాము యొక్క మానవ స్వరంతో మాటలాడుచుండిన **గాడిద**, బిలాము లేదా అతని ఆత్మసంబంధులైన వారసుల కంటె ఎక్కువ ఇంద్రియ బుద్ధిని ప్రదర్శించినట్లు అగుపిస్తుంది. అతి తరచుగా చెప్పుకొనబడు బైబిలు కథలలో బిలాము గాడిద మాటలాడిన వృత్తాంతము ఒకటై యున్నది. తరతరాలుగా చిన్నపిల్లలు ఈ కథను ఆదివారపు బడులలో నేర్చుకొనుచునే యున్నారు. పేతురుకైతే మాటలాడుచుండిన ఈ గాడిద అతిలాలసత్వంలో లభించు ఆనందం కోసం దేవునికి వ్యతిరేకముగా తిరుగు ప్రజల **వెఱ్ఱితనమునకు** ఒక సంకేతమై యుండింది.

మానవ స్వరంతో మాటలాడుచుండిన గాడిద విజ్ఞానపూరితమై పాశ్చాత్య ప్రపంచంలో నివసిస్తున్న వారికి ఒక సమస్యను తెచ్చిపెట్టుచున్నది. క్రొత్త నిబంధన కాలమునాటి ప్రజలకు, వారు జీవించుచుండిన సాంప్రదాయములో అదొక భాగమై యుండింది. మాటలాడుచుండిన గాడిద కథను మించి వింతైనవై యుండిన కథలను ప్రాచీన సాహిత్యంలో కనుగొనడం కష్టతరమేమీ కాదు. సాపేక్షంగా పెడదారిపట్టించు గ్రీకు భాష మాటలాడుచుండినటువంటి యూదుడైన జోసీఫస్ సహితం, బల్యర్పణ నిమిత్తమై యాజకుడొకడు ఒక పాడి ఆవును తీసికొనివచ్చినప్పుడు, అది ప్రజలందరి మధ్య ఒక గొఱ్ఱెపిల్లకు జన్మనిచ్చిందని, యెరూషలేము మీదికి రానైయుండిన నాశనమునకు సంబంధించిన ఒక అలౌకికమైన ఘటన గూర్చి చెప్పగలిగాడు.[12] ఈ చరిత్రకారుడు కథను ఉన్నది ఉన్నట్టుగా తన పరిగణ లోనికి తీసుకున్నాడు.

## దుర్నీతికి దాసులైనవారికి ఆశాజనకమైన స్వాతంత్ర్యము (2:17-22)

**[17]వీరు నీళ్లులేని బావులును, పెనుగాలికి కొట్టుకొనిపోవు మేఘములునై
యున్నారు. వీరికొరకు గాఢాంధకారము భద్రము చేయబడియున్నది. [18]వీరు వ్యర్థమైన
డంబపుమాటలు పలుకుచు, తామే శరీరసంబంధమైన దురాశలుగలవారై, తప్పుమార్గమందు
నడుచువారిలోనుండి అప్పుడే తప్పించు కొనివారిని పోకిరిచేష్టలచేత మరలుకొల్పుచున్నారు.
[19]తామే భ్రష్టత్వమునకు దాసులైయుండియు, అట్టివారికి స్వాతంత్ర్యము ఇత్తుమని చెప్పుదురు.
ఒకడు దేనివలన జయింపబడునో దానికి దాసుడగును గదా [20]వారు ప్రభువును రక్షకుడునైన
యేసుక్రీస్తు విషయమైన అనుభవ జ్ఞానముచేత ఈ లోకమాలిన్యములను తప్పించుకొనిన
తరువాత మరల వాటిలో చిక్కుబడి వాటిచేత జయింపబడినయెడల, వారి కడవరి స్థితి
మొదటి స్థితికంటె మరి చెడ్డదగును. [21]వారు నీతిమార్గమును అనుభవపూర్వకముగా
తెలిసికొని, తమకు అప్పగింపబడిన పరిశుద్ధమైన ఆజ్ఞనుండి తొలగిపోవుటకంటె ఆ
మార్గము అనుభపూర్వకముగా తెలియక యుండుటయే వారికి మేలు. [22]కుక్క తన వాంతికి
తిరిగినట్టును, కడుగబడిన పంది బురదలో దొర్లుటకు మళ్లినట్టును అను నిజమైన సామితె
చొప్పున వీరికి సంభవించెను.**

అబద్ధ బోధకులపై అపొస్తలుడు చేయుచుండిన తన దాడిని ఈసారి ఉద్రిక్తతతో పున:రుద్ధరిస్తున్నాడు. వీరు నూతనంగా క్రీస్తునంగీకరించిన వారిపై ప్రదర్శించగల ప్రభావము గూర్చి ఆయన ఆందోళన చెందుచుండెను. అబద్ధ బోధకుల చేత ఊగిసలాడింపబడుచుండినవారై, నూతన విశ్వాసులు క్రీస్తును గూర్చి వినినప్పటి పూర్వ పరిస్థితి కంటె ఇప్పుడు ఎక్కువ ఘోరమైన పరిస్థితిని ఎదుర్కొనుచుండిరి. ఈ వచనములలో పేతురు మనకు అబద్ధ బోధకుల సందేశములోని కొన్ని నిశితమైన అవగాహనలను తెలుపుతున్నాడు. స్పష్టంగా, స్వాతంత్ర్యమనేది - నైతిక నిర్బంధములు, ధర్మశాస్త్రము నుంచి స్వేచ్ఛ - వారి ప్రదానాంశమై యుండింది. స్వాతంత్ర్యము పేరుతో, వారు దాస్యపు నడవడిలో చిక్కుకొనిపోయారనేది వ్యంగ్యంగా ఉండింది. పాపము యొక్క బంధకం, క్రీస్తు ఎప్పుడైన ఉండగలిగినదాని కంటె ఎంతో ఎక్కువ బలవంతంగా రాబట్టుచుండిన యజమానియై యుండింది.

**వచనము 17.** కనాను మరియు టర్కీ మరియు బాల్కన్ దేశాల్లో ఉండిన నీటి ఎద్దడి గూర్చి ఒకడు యోచించినప్పుడు ఈ వచనము ఎంతో గొప్ప భావసహితమైనదవుతుంది. నీటి ఊటల విషయం బైబిల్‌లో తరచుగా తలెత్తుచుంటుంది. యెరూషలేము గోడలకు వెలుపటనే కిద్రోను లోయలో గిహోను నీటి ఊట ఉండింది, సొలొమోను అచ్చట ఇశ్రాయేలు రాజుగా అభిషేకింపబడినాడు (1 రాజులు 1:33-35). అటుతరువాత హిజ్కియా జలమార్గములను నిర్మించి గోడల్లోని ఊటల నీటిని మళ్లించాడు, అదే సిలోయమనే కోనేరని పిలువబడుతుంది (2 రాజులు 20:20; 2 దినవృత్తాంతములు 32:30). వర్షాకాలంలో ఇట్టి ఊట నీళ్లతో నిండి ఉప్పొంగి ప్రవహించవచ్చు, కాని ఎండాకాలము వచ్చినప్పుడు అది నిష్ప్రయోజనకరమైందిగా మిగిలియుంటుంది. **నీళ్లు లేని బావులు మరియు పెనుగాలికి కొట్టుకొనిపోవు మేఘముల** వలెనే, అబద్ధ బోధకులు నూతన విశ్వాసులకు ఎన్నో విషయాలు వాగ్దానం చేసారు కాని

వారికేమియు సమకూర్చలేదు.

పేతురు "పెనుగాలికి కొట్టుకొనిపోవు మేఘములను" పేర్కొన్నప్పుడు, ఆయన రూపకాలంకారమును కొద్దిగా మాత్రమే మార్చాడు. అబద్ధ బోధకులు, వర్షములను కురిపించుననని వాగ్దానం చేస్తూ పశ్చిమ దిశ నుంచి వీచుచుండిన పెనుగాలికి కొట్టుకొనిపోతూ, ఆ తరువాత పగటి వేడిమికి సర్వశూన్యంగా చెల్లాచెదరగుచుండిన మేఘముల వలె ఉండిరి. తొలి ప్రభావములకు లొంగిపోవుటలో గల మూర్ఖత్వమును ఈ రెండు దృష్టాంతములు ప్రదర్శించుచున్నవి. నిస్సందేహంగా అబద్ధ బోధకులు గమనార్హమైన చెరగని ముద్రలు వేయుచుండిరి; వారు ఎదుటి వ్యక్తికి నచ్చజెప్పి, వానిని ఒప్పించి, వారిని తమ వైపునకు మళ్లించుకొనగల విధానములతో కూడిన మాయమాటలతో నిండియుండిరి. మృదుమధురమైన మాటలల్లో శిక్షణనొందిన ఉపదేశకునికి లోనగుటకు క్రైస్తవులు ఉన్ముఖులై యున్నారు. క్రీస్తు అనుచరులు మంచివారై యుండుటకు నేర్చుకుంటారు. అందుచేత, వారు ఇతరులను నమ్ముతారు, గనుక వారు కూడ నమ్మబడవలెనని ఆశిస్తారు.

దేవుని రాజ్యము సమాధానమును ప్రేమించుచు, సమస్త జనులకు సందేహ ప్రయోజనమును అందజేయడానికి శ్రద్ధ వహించు ప్రజల సమాజమై యుండుట, దాని గొప్ప ఆకర్షణలలో ఒకటై యున్నది. దేవుని రాజ్యము కొరకైనా, ఒకడు ఆశ్చర్యమును వ్యక్తముచేస్తూ లేదా షూమారైన అనంగీకారమును ప్రదర్శిస్తూ కఠినమైన ప్రశ్నలు అడుగాల్సిన సమయములు సందర్భములుంటాయని పేతురు తన పాఠకులను హెచ్చరిస్తున్నాడు. "ప్రియులారా, అనేకులైన అబద్ధ ప్రవక్తలు లోకము లోనికి బయలు వెళ్లియున్నారు, గనుక ప్రతి ఆత్మలు నమ్మక, ఆ యా అత్మలు దేవుని సంబంధమైనవో కావో పరీక్షించుడని" అని పరిశుద్ధుడైన యోహాను వ్రాస్తున్నాడు (1 యోహాను 4:1). "మరియు శిష్యులను తమ వెంట ఈడ్చుకొని పోవలెనని, వంకర మాటలు పలుకు మనుష్యులు, మీలోనే బయలుదేరుదురని" పౌలు హెచ్చరిస్తున్నాడు (అపొస్తలుల కార్యములు 20:30). పాపము చేసిన దేవతదూతలు వారికి తీర్పు తీర్చబడునంత వరకు పాతాళ లోకమందలి కటిక చీకటిగల బిలములోనికి త్రోసివేయబడి యున్నారు (2:4). చివరకు, అబద్ధ బోధకులు వారి కొరకు **భద్రము చేయబడిన గాఢాంధకారమునకు** అప్పగింపబడుదురు, కాని ఈ మధ్యకాలంలో విశ్వాసులు ఉలికిపడజేసే క్రొత్త సందేశములతో వారి యొద్దకు వచ్చినవారి గూర్చి తీర్పు తీర్చకుండవలెను. వారు తొలి అభిప్రాయముల ఆధారంగా తీర్పు తీర్చకూడదు. వర్షాకాలంలోని నీటి ఊటలు లేదా పెనుగాలికి కొట్టుకొనిపోవు మేఘములవలె, ఆశాజనకమైందిగా ఉన్నట్టు అగుపించునది, రాజీపడుచున్నది మరియు భయంకరంగా విధ్వంసమును సృష్టించునదిగా మారవచ్చు.

**వచనము 18.** కార్యసార్ధకమగు బోధకుడు సంఘమునకు ఒక గొప్ప దీవెనయై యుండవచ్చు, కాని ప్రజలను పెడదారి పట్టించడానికి అబద్ధ బోధకులు కూడ బహు బాగా అమలుచేయబడు అలంకార యుక్తమైన వాక్చాతుర్యమును ప్రయోగించగలరు. నిర్బంధాలను పక్కన పారవేయడానికి ప్రజల మనస్సుల్లో చెరగని ముద్రవేయగల మాటలను తమ విన్నపములలో జోడించినప్పుడు, అనేకులు ప్రభావితులగుదురు. అబద్ధ బోధకులు **వ్యర్థమైన డంబపుమాటలు పులుకుచు, తామే శరీర సంబంధమైన దురాశలుగలవారై ... మరులుగొల్పుచున్నవారై యుండిరి**. "మరులుగొల్పుట" అనే ఇదే పదము, 2:14లో వాడబడింది. సంబంధిత గ్రీకు పదము ఎర మరియు గాలమును

గూర్చిన అవగాహన గలదై యున్నది. తొలి చూపులో ఆకర్షణీయంగా నున్న విషయం, మరణ సాధనమై యుండగలదు.

పేతురు పలుకులు ఆకర్షణీయమైనవి మరియు అవి అరుదైనవి. విటిలో కొన్ని మిగిలిన క్రొత్త నిబంధనలో ఎచ్చోటయైనను అగుపించవు. "పలుకుచు" అనే మాట (*phthengomai*) బిలాము గాడిద మాటలాడిన సందర్భములో ఇదివరకే ఉపయోగింపబడింది (2:16). క్రొత్త నిబంధనలో మరొక చోట అనగా, అపొస్తలులకార్యములు 4:18లో మాత్రమే ఈ పదము ప్రయోగింపబడింది. ఈ పదము ఎల్లప్పుడు బిగ్గరగా వినిపించు, శబ్దాడంబరముతో కూడిన వాగ్ధాటితో కూడినదై యుంటుంది. ఆయన చెప్పుచుండిన విషయంలో తనను తాను స్పష్టంగావించుకోడానికి, అబద్ధ బోధకుల మాటలు "అహంకార పూరితమైనవై" (*huperonkos*) యుండినవని పేతరు చెప్పుచున్నాడు. సంబంధిత విశేషణం తరచుగా పరిమాణంలో చాలా అధికంగా పెద్దదైన స్థితిని వర్ణిస్తుంది. వారి మాటలు ఆడంబరపూర్ణమైనవి మరియు బుకాయింపుతో కూడినవై, అదే సమయంలో నిరర్థకమైనవై యుండినవి.

అబద్ధ బోధకులు వ్యర్థమైన డంబపు మాటలు పలుకుచు, తామే "శరీర సంబంధమైన దురాశలు" మరియు **ఇంద్రియ విషయాసక్తి** గలవారై, **తప్పు మార్గమందు నడుచువారిలో నుండి ఇప్పుడే తప్పించుకొనివారిని** పోకరి చేష్టల చేత మరలుకొల్పుచుండుటనుబట్టి, క్రీస్తునందు ఎక్కువ పరిపక్వత నొందినవారు వారు ఏమైయుండిరో గుర్తించవచ్చు. "ఇంద్రియ విషయాసక్తి" ఈ వచనములో ఎలా సముచితమైనదై యుంటుందో చెప్పడం కష్టతరంగా ఉన్నది. అబద్ధ బోధకులు నూతన విశ్వాసులను "శరీర దురాశలు" మరియు "ఇంద్రియ విషయాసక్తి" దిశగా ఆకర్షించారనేది ఇందులోని భావమై యుండవచ్చు. మరొక ప్రక్క, నూతన విశ్వాసులను మరులుగొల్పడానికి అబద్ధ బోధకుల "ఇంద్రియ విషయాసక్తియే" సాధనమై యుండిందని పేతురు చెప్పుచుండవచ్చు. ఒక విషయం విదితంగా ఉన్నది: ప్రాచీన మరియు ఆధునిక ప్రపంచంలో, విశ్వాసములో నూతనంగా అడుగిడినవారు మరియు అనుభవంలేనివారు అబద్ధ బోధలకు ప్రత్యేకంగా అనువైనవారై యున్నారు. అందుకే అబద్ధ బోధకులు వారిని ఎరగా ఎంచుకుంటారు.

**వచనము 19.** పేతురు ఆయనను వ్యతిరేకించుచుండినవారి గూర్చి ఇచ్చిన వర్ణననకు సంబంధించింది, రెండవ శతాబ్దము నాటి ఆధ్యాత్మిక జ్ఞానవాదములో లేని అర్థం ఏదో ఒకటి అందులో ఉన్నదని అత్యంత ఆతురతతో అర్థం చేసుకొనడానికి వ్యాఖ్యానాలు మొగ్గుచూపాయి. ఆధ్యాత్మిక జ్ఞానవాదము ఒక సంక్లిష్టమైన ఆలోచనా విధానమై యున్నది, అందులో గల లోతైన విషయాలను ఈ సమయంలో పరిశీలనగా పరీక్షించడానికి వీలు కాదు.[13] ఆధ్యాత్మిక జ్ఞానవాదులు కొందరు నైతిక నిర్బంధములు లేని నీతి నియమముల పద్ధతిని సమర్థించారనేది వాస్తవం, కాని పేతురు ప్రస్తావన నుంచి స్వాతంత్ర్యము గూర్చిన వాగ్దానం, అటు నుంచి ఆధ్యాత్మిక జ్ఞానవాదమునకు సంబంధించిన నీతినియమముల వైపుగా మళ్లడం రుజువును దాటి ఆవలకు వెళ్లుచున్నట్లుంటుంది. మేము ఉపోద్ఘాటములో సూచించిన విధంగా, పేతురు రెండవ పత్రిక మరియు యూదా పత్రిక యూదీయ క్రైస్తవుల మూలస్థానమైన మహా పాలస్తీనా మరియు సిరియా దేశముల నుంచి తలెత్తుచున్నట్లయితే, యూదీయ యుద్ధమును సూచించు క్రీ.శ. 66–70 సంవత్సరముల నాటి విషయం మనకు

కొద్దిగా తెలిసిన యూదీయ క్రైస్తవ్యములోనికి ఈ రెండు పత్రికలు కూడ చక్కగా అమరును.

దమస్కు పట్టణంలోని విశ్వసించుచుండిన యూదులను బలాత్కారంగా పట్టుకొనడానికి పౌలు చేపట్టిన ప్రయాణం (అపొస్తలుల కార్యములు 9:1, 2), క్రీస్తు సువర్తమానము ఆ ప్రాంతములో నివాసముండిన యూదుల సమాజములోనికి అదివరకే చొచ్చుకొనిపోయిందని సూచిస్తుంది. ఇంకా, యాకోబు, యూదీయ క్రైస్తవ్యము, సిరియా, మరియు కొన్ని నాగ్ హమ్మాది యొక్క మూల విషయముల నుంచి (Nag Hammadi material) పుట్టుకొస్తున్న అభివృద్ధిచెందిన ఆధ్యాత్మిక జ్ఞానవాదము మధ్య సంబంధములుండినవి.[14] క్రైస్తవ్యము పరిచయము చేయబడిన మొదటి కొన్ని దశాబ్దములోనే, సిరియా / పాలస్తీనా దేశాలలోని విశ్వసించుచుండిన కొందరు యూదులు క్రైస్తవులను నిర్బంధించుచున్న నియమమేదియు లేదని చెప్పుచూ, మోషే ధర్మశాస్త్రములోని సున్నతి మరియు ఇతర శిష్టాచారముల కోణములు మొదలుకొని దాని చరమ దశ వరకు గల ఆధ్యాత్మిక స్వాతంత్ర్యము గూర్చిన ఉపదేశాలను తీసికొనివెళ్లారు. వారు ఆ కాలములో సామాన్యముగా ప్రబలియుండిన అన్యమతారాధికుల తత్త్వము చేత ప్రభావితులై యుండవచ్చు. ఆధ్యాత్మిక జ్ఞానవాదము అభివృద్ధిచెందడానికి వారి బోధలు సకాలంలో దోహదపడ్డాయి, కాని పేతురు తన పత్రికను రచించుచుండిన సమయంలోని పరిస్థితి సంబంధిత ప్రక్రియ యొక్క ప్రారంభ దశయై యుండింది.

అబద్ధ బోధకులు **స్వాతంత్ర్యము ఇత్తుమని వాగ్దానం చేయడం** ద్వారా నూతన విశ్వాసులను మరియు మరులుగొల్పారు. "స్వాతంత్ర్యము" అనేది క్రొత్త నిబంధనలో ఒక ప్రాముఖ్యమైన పదమై యున్నది. సత్యము తన వారిని స్వతంత్రులనుగా చేయునని యేసు సెలవిచ్చాడు (యోహాను 8:32, 33). "ఈ స్వాతంత్ర్యము అనుగ్రహించి, క్రీస్తు మనలను స్వతంత్రులనుగా చేసియున్నాడని" పౌలు బహు ధైర్యంతో ప్రకటించాడు (గలతీయులకు 5:1). దాసత్వము బలవంతంగా విధింపబడవచ్చు, కాని మనుష్యులు వారి స్వాతంత్ర్యమును కోల్పోయే విధానం ఇదొక్కటే కాదు. కొందరు అజ్ఞానమునకు బానిసలై యున్నారు, ఇతరులు కృత్రిమ నియమ నిబంధనలను బానిసలై యున్నారు, ఇంకా కొందరైతే స్వయం అతిలాలసత్వం మరియు శరీర సంబంధమైన దురాశలను అనుసరిస్తూ వాటికి బానిసలై యున్నారు. "స్వాతంత్ర్యము" ఇత్తుమని వాగ్దానం చేసిన ఆ అబద్ధ బోధకులు **తామే భ్రష్టత్వమునకు దాసులై యుండిరని** పేతురు చెప్పుచున్నాడు.

అపొస్తలుడు అద్భుతకరమైన మానసిక పరిజ్ఞానమును తన పాఠకుల ముందుంచుతున్నాడు: **ఒకడు దేనివలన జయింపబడునో, దానికి దాసుడగును గదా.** పేతురు మనస్సులో గంభీరమైన దుర్వ్యసనములు మరియు పాపము ఉండినవి. స్త్రీ పురుష సంయోగ అనుమతి కూడ ఒకనిని బానిసగా చేసికొనగలదు. ఇది ప్రజల సురక్షితమైన సంసారములను మరియు వారి పిల్లలు పెరిగి పెద్దవారగుచుండుటను కళ్లారా చూచుట ద్వారా ప్రాప్తించు సంతోషమును అపహరిస్తుంది. వారి లైంగిక సంభోగపు అలవాట్లకు బానిసలైనవారు వారి జీవిత విధానము వలన కలుగు విధ్వంసకమైన ఫలితమును కొన్ని పర్యాయములు నిరాశాజనకంగా చవిచూడగలరు. ఇట్టి బానిసత్వంలో నుంచి బయటపడాలని వారాశిస్తారు, కాని వారు ఎలా బయటపడాలో తెలియనంతగా, అందులో చిక్కుకొనిపోయారు. లోభిత్వము, మద్యపానము లేదా ఇతర మాదక ద్రవ్యముల దుర్వ్యసనము, మరియు ద్వేషము విషయంలో కూడ ఇదే విషయాన్ని చెప్పుకొనవచ్చు. ప్రజలపై యేసు ఉంచుతున్న నిర్బంధాలు, వారి

కోరదగిన, ఆనందకరమైన, ఈడేర్చబడిన జీవితముల కోసమే.

**వచనము 20.** అబద్ధ బోధకులు నూతనంగా క్రీస్తునంగీకరించిన వారిపై చూపగల ప్రభావము గూర్చిన తన అందోళనను పేతురు వ్యక్తము చేయుట కొనసాగిస్తున్నాడు. వ్యాకరణరీత్యా పదజాలములలో గల సర్వనామములు **ఈ లోక మాలిన్యములను తప్పించుకొనిన తరువాత మరల వాటిలో చిక్కుబడి** అనేవి అబద్ధ బోధలకులనే సూచింపవచ్చు లేదా వారి చేత ప్రభావితం చేయబడిన ఆత్మసంబంధంగా అపరిపక్వతచెందినవారిని సూచింపవచ్చు. అపొస్తలుడు చెప్పుచున్నది వారి తిరుగుబాటుతనంలో కూరుకపోయిన స్వధర్మభ్రష్టులకును లేదా అన్వయిస్తుంది. ఈ రెండు సందర్భములోను, వారి **కడవరి స్థితి మొదటి స్థితి కంటె మరి చెడ్డదయ్యింది**. ఏది ఏమైనా, ఈ వచనము ఒక హెచ్చరికనిస్తుంది; అదొక ఆందోళనను అభివ్యక్తం చేస్తుంది. అబద్ధ బోధకులకే, హెచ్చరికలివ్వబడుట విషయంలో అప్పటికే ఆలస్యమయ్యింది. వారు “నాశనము చేయబడుదురు” (2:12). వారు “కళంకములును నిందాస్పందములును ... శాపగ్రస్తులునై” యుండిరి (2:13, 14). ఈ హెచ్చరిక “అస్థిరులైనవారి” కొరకైనదై (2:14), ప్రత్యేకించి నూతనంగా క్రీస్తునంగీకరించనవారి కొరకైనదై యున్నది. ఈ క్రైస్తవులు అపొస్తలులను వ్యతిరేకించిన బోధకుల నడిపింపును అనుసరించినట్లయితే, వారి పరిస్థితి వారు సువార్త వినక ముందుండిన దాని కంటె ఘోరమైనదైపోయిందని వారి తెలుసుకుంటారు.

పేతురుకైతే, క్రైస్తవుడగుట యనగా **ఈ లోక మాలిన్యములను** తప్పించుకొనుటయై యుండింది. “మాలిన్యములు” (*miasma*) అని అనువదింపబడిన మాట క్రొత్త నిబంధనలో ఇచ్చట మాత్రమే అగుపిస్తుంది అది నైతిక మాలిన్యమును, స్వయానికిని ఇతరులకును నాశనకరమై యుండు లజ్జాకరమైన క్రియలను సూచిస్తున్న పదమై యున్నది. “లోకము” అనేది, అనేకులు సర్వసాధారణమైన ప్రవర్తనయై, అవినీతిని దిశగా ఉన్ముఖతగలదై యున్నది. లోక మర్యాదను అనుసరించుట వలన దుఃఖము, దేవుని దృష్టిలోను తోటి మనుష్యుల దృష్టిలోను అవమానము కలుగజేయబడును. అది ఒకడు తన సొంత ఆత్మపైనే దృష్టి సారించి జీవించడానికిగల అభిలాషను నాశనం చేస్తుంది. ఒకడు క్రీస్తు స్వరమునకు లోబడినప్పుడు, ప్రభువు వానిని పాప ఊబిలో నుంచి పైకి లేవనెత్తును. వాడు దేవునితో సమాధానపరచబడును; వాడు జీవితమును కలుషితము మరియు మలినము చేయు విధానము నుంచి తప్పించుకొనును. లోకము, అది వాగ్దానము చేసే తమాషా, దాని స్వార్థముతో కూడిన విధానములు, పరిశుద్ధత గూర్చిన దాని చిన్నచూపుతో ఒకనిని అవినీతిమయం చేస్తుంది మరియు అది వానిని మోసగిస్తుంది. క్రీస్తునందు విశ్వాసముంచుట యనగా లోకము కలుగజేయు అవమానము నుంచి తప్పించుకొనుటయే.

**ప్రభువును రక్షకుడునైన యేసు క్రీస్తు విషయమైన అనుభవ జ్ఞానము** లోకము యొక్క అవినీతి నుంచి తప్పించుకొనగల మార్గమునకు సాధనభూతమైనదై యున్నది. పేతురు మరియు ఇతర అపొస్తలత్వ సాక్షుల చేత అందించబడిన సందేశము, క్రీస్తు దానికి మూలాధారమై యుండిన “జ్ఞానమై” యుండింది. ఇతరులు కూడ వారికి జ్ఞానమున్నదని సాధికారపూర్వకంగా చెప్పారు, కాని వారి జ్ఞానము స్వప్రయోజనార్థమైన తెలివియై యుండింది. విశ్వాసులు, యోహాను చెప్పుతున్నట్టుగా, “ఆత్మలను పరీక్షించవలెను” (1 యోహాను 4:1). ఒక బోధకుని మాటలు ఆలకించుచూ నేర్చుకోడానికి

సమయముంటుంది, కాని విమర్శించడానికి ఇష్టపడకుండా వినుట వలన ఒకడు “మరలా వాటిలో (ఈ లోక మాలిన్యములలో) చిక్కుబడి” వాడు తప్పించుకొనిన వాటి చేతనే **జయింపబడును**. అప్పుడప్పుడే ఈ లోకమును త్యజించి క్రీస్తే కేంద్రంగా నున్న జీవిత విధానమును హత్తుకొనిన వారు అబద్ధబోధకుల మంత్రముగ్ధమగు బోధలకు, ముఖ్యంగా ఎటువంటి ఇక్కట్టులు లేకుండానే రక్షణ సులభంగా లభిస్తుందని వాగ్దానము చేయువారికి లోనగుటకు అనువైనవారై యుందురు.

“వారి కడవరి స్థితి మొదటి స్థితి కంటె మరి చెడ్డదగునని” మరలా లోకము వైపు మళ్లువారి గూర్చి పేతురు అనుకొనని విధంగా పలికాడు. క్రీస్తునంగీకరించక మునుపు వారు నశించినవారై, ఉగ్రత కుమారులై, నిరీక్షణలేనివారై యుండిరి. వారు మరలా లోకము వైపు తిరిగినట్లయితే, పరిస్థితులు ఎంత విషమమైనవై యుండునుకదా? వారి కడవరి స్థితి ఎంత ఘోరమైనదై యుండిందో మనము ఊహించుకొనగలము. “ఎవనికి ఎక్కువగా ఇయ్యబడెనో, వానియొద్ద ఎక్కువగా తీయజూతురు; మనుష్యులు ఎవనికి ఎక్కువగా అప్పగింతురో, వాని యొద్ద ఎక్కువగా అడుగుదురని” యేసు సెలవిచ్చాడు (లూకా 12:48). “ప్రభువును రక్షకుడునైన యేసు క్రీస్తు విషయమైన అనుభవ జ్ఞానము” గలవానికి ఎక్కువగా అప్పగింపబడి యున్నది. వాడు “పరలోక సంబంధమైన వరమును రుచిచూచి యున్నాడు” (హెబ్రీయులకు 6:4). తీర్పు దినాన, ప్రభువు తిరిగి వచ్చినప్పుడు, వాడు పోగొట్టుకున్న తరుణములు మరియు మాటతప్పిన వాగ్దానముల గూర్చి సమాధానం చెప్పుకుంటాడు. వానికియ్యబడు శిక్ష రక్షకుని యొద్దకు రాడానికి కొన్ని అవకాశములు లభించినవాని కంటె ఏదో ఒక విధానంగా ఎక్కువ కఠినమైనదై యుంటుంది. ఈ శిక్ష ఎలా ఎక్కువ కఠినమై యుంటుందో మనము ఊహించుకొనకపోవడమే ఉత్తమము.

క్రీస్తునందుండువారు, వారు చేసికొను ఎంపికనుబట్టి, రక్షకుని త్యజించి మరొక మార్గంలో వెళ్లవచ్చుననేది మాత్రం, యేసు ఉపదేశములు మరియు అపొస్తలుల బోధల నుంచి స్పష్టంగా తెలుస్తుంది. క్రీస్తునందు ఉండియున్నంత మాత్రాన, ఒకడు క్రీస్తునందే స్థిరంగా నిలిచియుండుననే హామీ ఏమీ లేదు. “పొందుకున్న రక్షణ, పోదని” తరచుగా వినిపింపబడుచుండు సిద్ధాంతం బైబిలు బోధయేనా అనే సందేహం కలుగవచ్చు. ఇతరులకు ప్రకటించిన తరువాత ఒకవేళ తానే “భ్రష్టుడైపోవునేమో” అనే తన ఆందోళన గూర్చి పౌలు చెప్పుతున్నాడు (1 కొరింథీయులకు 9:27; KJV). ఒక మనుష్యునిలో ఉండిన అపవిత్రాత్మ గూర్చిన ఉపమానమొకటి యేసు చెప్పాడు. ఈ అపవిత్రాత్మ వానిని వదలిపోయిన తరువాత విశ్రాంతి కోసం నీరులేని చోట్ల తిరుగుచుండెను కాని సరైన చోటు దొరకలేదు. అది వదలివచ్చిన వాని యొద్దకే మరలా వెళ్లి, వాని జీవితంలో “మంచి” అనేది ఏమియు లేకపోవుట గమనించింది. దానితో కూడ యింకా ఏడు అపవిత్రాత్మలను వెంటబెట్టుకొని వచ్చిన మనుపటి ఆత్మను తన లోనికి చేర్చుకోడానికి వాడు సిద్ధంగా ఉండెను. ఒకడు శుద్ధుడు కావచ్చును కాని వాడు మరలా పూర్వపు పాపముల విధానములకే మళ్లవచ్చునని ఈ ఉపమానము మనకు తెలియజెప్పుచున్నది (మత్తయి 12:43–45).

**వచనము 21.** దీనికి ముందటి వచనములోని చివరి పదజాలమును అపొస్తలుడు విస్తరిస్తూ మరి ఎక్కువ స్పష్టం చేస్తున్నాడు. తెలిసికొనడం గూర్చి ఆయన రెండు పర్యాయాలు చెప్పాడు. “తప్పు మార్గమందు నడుచువారిలో నుండి అప్పుడే తప్పించుకొనినవారి”

గూర్చినదే ఆయన ఆందోళనయై యున్నది (2:18). క్రీస్తును ఎరుగుట అనగా ఆయన యందు విశ్వాసముంచుట, ఆయన యొద్దకు వచ్చుట, ఆయనకు లోబడుట, జీవమును కనుగొనుటతో సమానమై యున్నది. అబద్ధ బోధకులను అనుసరించినవారు, **నీతి మార్గమును అనుభవపూర్వకముగా తెలిసికొని, తమకు అప్పగింపబడిన పరిశుద్ధమైన ఆజ్ఞ నుండి తొలగిపోవుట కంటె ఆ మార్గము అనుభవపూర్వకముగా తెలియక యుండుట యే వారికి మేలు**. అపొస్తలుల కార్యముల గ్రంథంలో, ఆయన యొక్క రెండవ ప్రామాణిక గ్రంథం, యేసు క్రీస్తు సంఘమును లూకా తరచుగా "ఈ మార్గము" అని సామాన్యంగా సంబోధించాడు (అపొస్తలుడు 9:2; 19:9, 23; 22:4; 24:22). పేతురుకైతే అది "సత్య మార్గము" (2 పేతురు 2:2), "తిన్నని మార్గము" (2 పేతురు 2:15), మరియు "నీతి మార్గము" అయియుండింది.

"పరిశుద్ధమైన ఆజ్ఞ," సువార్తలో స్వత:స్సిద్ధంగా నున్న విధివాచకములు మరియు ఆవశ్యాభ్యర్థనలతో సహా, పరిశుద్ధమైన జీవితం జీవించడానికైన ఆదేశమును గూర్చినదై యున్నది. పేతురు సువార్త అనే మాటకు బదులుగా "ఆజ్ఞ" అనే పదమును ప్రయోగిస్తున్నాడు ఎందుకనగా అబద్ధ బోధకుల చేత లేవదీయబడిన సమస్యలు ధర్మశాస్త్రముతో సంబంధంగలవై యుండినవి. "తానే భ్రష్టత్వమునకు దాసులై యుండియు" (2:19) వారు "స్వాతంత్ర్యమును" వాగ్దానం చేసారు. క్రీస్తు నుండి తొలగడానికి తొలి మొట్టు, ఒకడు తన "మొదటి ప్రేమను" విడిచిపెట్టటంలో (ప్రకటన 2:4), ధర్మశాస్త్రము యొక్క నిర్బంధములతో బేరమాడుటయై యున్నది. సువార్త సాధికారపూర్వకంగా కోరుచుండు విషయాలు నిర్హేతుకమైనవి కావు. ఆయన ప్రజలైనవారు వారి రాచభక్తిని రుజువుచేసికోడానికి సర్కస్‌లో వలె ఏవో కొన్ని ఇనప వలయముల గుండా దూకుట బాగుంటుందని దేవుడు నిర్ణయించలేదు. గతంలో వలె, దేవుడు ధర్మశాస్త్రమును "మనకు నిత్యము మేలు కలుగుటకై" (ద్వితీయోపదేశకాండము 6:24) ఇచ్చాడు. అవి భారమైనవి కావు (1 యోహాను 5:3); అవి మన జీవితములను సంతోషము మరియు సమాధానము గల బాటలో నడిపించును.

క్రైస్తవ జీవితంలోగల మంచితనము, నిరీక్షణ, మరియు సహవాసమును ఆనందంగా అనుభవించుచు, ఆ మీదట శరీర దురాశల మార్గమునకు మళ్లువారు, "నీతి మార్గమును" తెలిసికొనక మునుపు జీవించుచుండిన పాపము విషయముతో వారు యింకా ఎక్కువ మొద్దుబారిన హృదయములు గలవారై యుందురు. క్రీస్తును పోలి జీవించడానికిని, ఇంద్రియ సుఖాసక్తులో అతిలాలసత్వంతో జీవించడానికిని మధ్య గల తేడా ఏంటో వారికి తెలియును. ఈ రెండింటిని అనుభవపూర్వకంగా తెలిసికొనిన తరువాత, వారు చైతన్యవంతంగానే రెండవ దానిని ఎన్నుకుంటారు. వారు క్రీస్తునెరుగత మునపు మరియు వారు "పరిశుద్ధమైన ఆజ్ఞ" నుంచి ప్రక్కకు తొలగిన తరువాత, వారు పాపములో నశించి యుండిరి, కాని వారికి సువార్త సందేశమును మరొక పర్యాయం అందించడం చెప్పశక్యముకానంత కష్టతరముగా ఉంటుంది. "వారికి నీతి మార్గము అనుభవపూర్వకంగా తెలియక యుండుటయే వారికి మేలు."

"పరిశుద్ధమైన ఆజ్ఞ" **వారికి అప్పగింపబడిందని** పేతురు చెప్పుచున్నాడు. పాత నిబంధన పలుకులు, యేసు బోధలు, మరియు పరిశుద్ధాత్మ వారికి బయలుపరచుట ద్వారా అపొస్తలులు సత్య మార్గమును తెలుసుకున్నారు. ఇతరులందరికిని ఈ మార్గము "అప్పగింపబడింది."

రెండు వేల సంవత్సరముల వరకు “సత్య మార్గము” తరతరాలుగా అందజేయబడుతూనే ఉన్నది. క్రీస్తు నెరిగినవారు తమ తరువాతి తరమునకు సువార్త సందేశమును అందజేయడం వారి బాధ్యతయై యున్నది. తలిదండ్రులు తమ పిల్లలకు ఉపదేశించవలెను. సత్యము నెరిగినవారు ఇతరులను “సత్య మార్గము” లోనికి నడిపించగలుగునట్లు గృహము మరియు సంఘము కలసి వారికి సువార్త సందేశమును అందజేయాల్సి ఉన్నది. జీవితమును ఈ లోక జనుల మధ్య వారి విస్మృతి నుంచి లేదా నిర్లక్ష్యం నుంచి కాపాడి నిరంతరంగా నిలబెట్టు నిమిత్తమై వాక్యమును అందజేయుట మరియు అప్పగించుట గాక, దేవుడు ఇతరమైన ఒక నిర్దిష్ట ప్రణాళిక ఏమియు ఇవ్వలేదు. ఒక ప్రజగా, సమస్త జనులకు సువార్త ప్రకటించాల్సిన ప్రేషితభారము సంఘముపై ఉన్నది. ఈ కార్యభారము విషయంలో సంఘము ఎన్నడును విఫలము కాకుండును గాక!

**వచనము 22.** ఒక ఆత్మ క్రీస్తును త్యజించి మరలా శరీర దురాశల వెంటబడు దిశగా మళ్లినప్పుడు, అదొక చూడముచ్చటైన దృశ్యమై యుండదు. పరిశుద్ధత స్థానంలో పాపమును కోరుకొనువాడు **కుక్క తన వాంతికి తిరిగినట్టు** ఉంటాడు; వాడు **కడుగబడిన పంది, బురదలో దొర్లుటకు మళ్లినట్టు** ఉంటాడు. హెల్లేనీయులకు సంబంధించిన యూదా మతములో బహు చక్కగా పూర్వాభినయం చేయబడిన రెండు సామెతలను పేతురు గుర్తుచేస్తున్నాడు, ఈ రెండింటిలో ఒకటి సూటిగా లేఖనములలో నుంచి తీసికొనబడింది: “తన మూఢతను మరల కనుపరచు మూర్ఖుడు, కక్కిన దానికి తిరుగు కుక్కతో సమానుడు” (సామెతలు 26:11). ధర్మశాస్త్రను ప్రకారం కుక్కలు మరియు పందులు అపవిత్రమైనవై యుండినవి. పేతురు వలెనే ఒక (గుణ)పాఠం నేర్పించడానికి యేసు ఈ రెండు జంతువులను సాదృశ్యంగా సద్వినియోగం చేసుకున్నాడు (మత్తయి 7:6).

అబద్ధ బోధకుల విషయంలో పేతురు ఎందుకింత తీవ్రంగా ప్రవర్తిస్తున్నాడు? “అగ్నిలో నుండి లాగినట్టు కొందరిని రక్షించు” నిరీక్షణతో (యూదా 23) మృదువుగా మెలగుట కాదా? ఒకడు 2 పేతురు 2వ అధ్యాయం చదివినప్పుడు “మృదువుగా” అనే మాట మనస్సును తట్టే అరుదైన తొలి పలుకై యుంటుంది. ఒకడు మృదువుగా ఉండాల్సిన సమయములు, సందర్భములు ఉంటాయి. అలాగే స్పష్టంగా, మొహమాటం లేకుండా మాటలాడాల్సిన సమయములు మరియు సందర్భములు సహితం ఉంటాయి. సత్యమును వ్యతిరేకించుచుండిన వారితో యేసు స్పష్టంగాను సామాన్యంగాను మాటలాడినందు వలన ఆయనకు అనేకులు శత్రువులయ్యారు (మత్తయి 23). అనురాగరహితమైన, వ్యక్తిగతమైన దాడులను సమర్థించుకోడానికి క్రైస్తవుడు యేసు మాటలను గాని లేదా పేతురు మాటలను గాని ఉపయోగించుకొన కూడదు. మరొక ప్రక్క, యేసును ప్రేమించేవాడు, ఆయన ఆజ్ఞలు పరిశుద్ధమైనవని నమ్మేవాడు, ప్రభువు మార్గము స్థానంలో బుద్ధిపూర్వక పథకం ప్రకారమైన ప్రత్యామ్నాయ మార్గంగల వారితో మెలగునప్పుడు నీతిమంతమైన ఆగ్రహముతో నిండియుండవచ్చు. పేతురు ఘర్షణపడుచుండిన అబద్ధ బోధకులు వేరుగా, అల్లంత దూరాన ఉంచబడి, అణచబడిన క్రిమిదోషమై యుండలేదు. వారు వ్యాపించుచుండిన వ్యాధియై యుండిరి, విమోచింపబడిన పాపులు వారు ఇటీవలనే తప్పించుకొని జీవితమునకు మరలా మళ్లునట్లు వారికి అదొక బెదరింపయ్యింది. క్రీస్తు పేరు చెప్పుకుంటూ, భక్తిహీనులైనవారు క్రీస్తు మార్గమును దూషించుచుండినందు వలన, పేతురు ఆగ్రహము చెందాడు. కుక్క

తన వాంతికి తిరిగినట్టుగా మరలా లోకము లోనికి ఈడ్వబడినవారి విషయంలో ఆయన బహుగా ఖిన్నుడయ్యాడు. ఆయన సంఘమున కిచ్చుచుండిన హెచ్చరిక బహు కఠినమైనది మరియు మామూలు మాటలతో కూడినదై యుండింది. అది అలాగే ఉండాలి.

## అన్వయము

### క్రీస్తు మార్గము అప్రతిష్టపాలుజేయబడినప్పుడు (2వ అధ్యాయం)

ఆగ్రహముతో కూడిన అభిప్రాయ భేదాలు అప్రియమైనవి. గనుక వీలైనపుడెల్లా వాటికి దూరంగా ఉండాలని మనలో అనేకులము ప్రయత్నిస్తాము. దురదృష్టవశాత్తు, ఇలా దూరంగా ఉండటం పిరికితనమునకు సమతుల్యమవుచున్న పరిస్థితులేర్పడుతున్నాయి. మంచివారైన స్త్రీపురుషులు, సమస్తమును బాగుగా ఎరిగినవారు, నోరు విప్పి మాటలాడకుండ ఊరకుంటూ, స్వబుద్ధిగలవారు మరియు స్వార్థప్రయోజకులునైన వారిని అనుమతించుచున్నప్పుడు భయంకరమైన సంగతులు సంభవిస్తున్నాయి. "దుర్మార్గులను ఎదుర్కొనలేని నీతిమంతుడు, కలకలు చేయబడిన ఊట లేదా కలుషితమైన బావి వంటివాడై యున్నాడు" (సామెతలు 25:26; NIV). సంఘము దేవునిని గౌరవిస్తూ, దాని సిద్ధాంతములను పవిత్రముగా కాపాడుకొనవలసి యున్నట్లయితే, మంచివారు మరియు విషయపరిజ్ఞానంగలవారు నోరు తెరచి మాటలాడవలసినవి మాటలాడగలునట్లు ధైర్యముగలవారై యుండవలెను. పేతురు సంబోధించుచుండినవారిలో కొందరిని అబద్ధ బోధకులు అర్థంచేసుకున్నారు, కాని సామాన్యంగా నిశ్చేష్టులై యుండినవారు యింకా ఇతరులుండిరి. సత్యము కొరకు స్థిరంగా నిలబడుటకు విశ్వాసులైనవారిని భర్తీచేసుకోవాలని అపొస్తలుడు ఆశించాడు.

### వారు మనలను వాణిజ్య వస్తువులనుగా చేయుచున్నారు (2:1–3)

న్యూయార్క్ పట్టణంలోని కొలంబియా విశ్వవిద్యాలయమునకు సమీపమున నున్న రోడ్ల వెంబడి లెక్కలేనంత మంది బిచ్చగాళ్లు సమావేశమవుతారు. నేను ఒక నాటి ఎండాకాలంలో పరిశోధన జరుపుచుండిన సందర్భంలో ప్రతి రోజు వారి ప్రక్కగా నడచుకుంటూ వెళ్లుచుంటిని. ఒక రోజున, బిచ్చమడుగుకొనుచుండగా నేను తరచుగా గమనించిన ఒక స్త్రీ, పెన్నులు అమ్ముచుండటం చూసాను. నేను చాలా సంతోషించాను, సదభిప్రాయం ఏర్పరచుకున్నాను. ఆమె మామూలుగా బిచ్చమడుగుకొనుటకు బదులుగా కనీసం ఇతరులకు ఏదో ఒత సేవ చేయడానికి ప్రయత్నించుచుండింది. ఆమె అడిగిన వెల చెల్లించాను, కొంచెము ఎక్కువే ఇచ్చాను, పెన్నులు కొన్ని మా ఇంటికి తీసికొని వెళ్లి, కట్ట విప్పాను. ఏముంది! వాటిలో ఏ ఒక్కటైనను సరిగా రాయడంలేదు, అన్నీ గట్టిగా ఎండిపోయి ఉన్నాయి. ఆ సంగతి విషయమై అప్పుడు నవ్వలేదు, కాని ఇప్పుడు నవ్వుకుంటున్నాను. ఎందుకంటే నేను ఇలా మోసపోయింది ఇది మొదటిసారి కాదు (ఆ మాటకొస్తే, చివరిసారి కూడ కాదు). మోసపోవుటకు గల మంచి దైవానుగ్రహము, మనలో అనేకులకు కష్టతరమైనదిగా ఉంటున్న విషయాలలో ఒకటై యున్నది.

సంఘములలో వైషమ్యమును వ్యాపింపజేయుచుండిన అబద్ధ బోధకులను పేతురు

వర్ణించినప్పుడు, నిజానికి, "మీలో కొందరు మోసపోతున్నారు" అని ఆయన తన పాఠకులకు చెప్పుచుండెను. వీరు ఏ రకమైన "పెన్నులు" అమ్ముచుండిరో తెలిసికోవాలను జిజ్ఞాస మనకున్నది, కాని అది పట్టించుకో దగిన విషయం కాదు. మోసపుచ్చు సిద్ధాంతములు తరతరాలుగా మారుతూ ఉంటాయి. మోసం, స్థిరాంకమై యున్నది. అబద్ధ బోధకుల జీవిత ఫలములు మరియు విధానము ఈ విషయంలో ఎక్కువే ఉన్నాయి. వారి సిద్ధాంతమును పేతురు వర్ణించి యుండినట్లయితే అది ఆసక్తికరంగా ఉండెది, కాని మొత్తంమీద మనము సిద్ధాంత వ్యతిరేకతలతో దిట్టంగా వ్యవహరించగలుగుటకు ఆయత్తమగునట్లు మనకు ఆదేశములుండుటయే అత్యంత ప్రయోజనకరమై యున్నది. అబద్ధ ప్రవక్తలు వారి ఫలముల వలన తెలిసిపోతారని యేసు సెలవిచ్చాడు (మత్తయి 7:15, 16). యేసు వలెనే, పేతురు కూడ అబద్ధ బోధకుల నిర్దిష్టమైన సిద్ధాంతముల కంటె వారు ఫలించిన ఫలముల గూర్చి ఎంతో ఆందోళన చెందుచుండెను.

**అబద్ధ బోధకుల అతిలాలసత్వం (2:2, 18)**

ప్రాచీన ప్రపంచంలోనైతేనేమి ఆధునిక ప్రపంచంలోనైతేనేమి, ప్రజలు ఇంద్రియ సుఖ సంబంధమైన విషయాలను అనుసరించునప్పుడు వారు సరైనదే చేయుచున్నారని వారికి అభయమియ్యడం ద్వారా వారిని ప్రలోభపెట్టినప్పుడు అనుచరులను ఆకర్షించడం అంత కష్టమేమీ కాదు. *డా విన్సి కోడ్ (The Da Vinci Code),* 2006లో ప్రజాదరణ పొందిన చలనచిత్రం యొక్క సందేశం ఇదే. ఆరోగ్యదాయకమైన స్త్రీపురుష సంయోగమును సంఘము అనవసరంగా అణచివేసిందని ప్రేక్షకులు నమ్మునట్లు ఈ పని చేపట్టిన కృతికర్త ఆరోపించాడు. సత్యదూరమైన విషయం ఇంతకు మించింది ఇంకొకటి ఉండదు. *డా విన్సి కోడ్* గూర్చిన వారి విశ్లేషణలో, జేమ్స్ ఎల్. గార్లో మరియు పీటర్ జోన్స్, సి. ఎస్. లూయిస్ మాటలను ఉదహరించి చెప్పారు. లూయిస్ ఇలా రచించారు,

> "వాడొక స్త్రీని వాంఛిస్తున్నాడని", కామాతురతతో పరుగిడుతూ, వీధుల్లో తిరుగుచు వెదకుచుండు ఒకని గూర్చి చెప్పినప్పుడు, మనము అత్యంత దురదృష్టకరమైన నుడికారమును ఉపయోగించుచున్నాము. కచ్చితంగా చెప్పుకుంటే, అతడు ఆశిస్తున్నది కేవలము ఒక స్త్రీని కాదు. వాడు సుఖసంతోషానుభూతిని కోరుకుంటున్నాడు, ఇందు నిమిత్తము స్త్రీ ఒక అవసరమైన యాంత్రిక సాధనావళి యౌతుంది. ఇతడు నిజముగా ఆ స్త్రీ యెడల ఎంత శ్రద్ధగలవాడై యుంటున్నాడో అనే వైఖరి అతని కోరిక సిద్ధించిన తరువాతి ఐదు నిమిషాల తరువాత బయటపడుతుంది (సిగరెట్టు పెట్టెలోని సిగరెట్లనన్నింటిని ధూమ్రపానము చేసిన తరువాత ఒకడు ఆ పెట్టెను తన యొద్దనే ఉంచుకొనడు, బయట పారవేస్తాడు).[15]

**స్వాతంత్ర్యము మరియు నిర్బంధము (2:19)**

స్వాతంత్ర్యము ఒక దీవెనగా నిలిచియుండాలంటే అది నిర్బంధనముల సందర్భము లోపల పనిచేయవలెను. ఇది శరీర సంబంధమైన విషయాల్లోను మరియు ఆత్మసంబంధమైన విషయాల్లోను వాస్తవమై యున్నది. ఉదా॥ గురుత్వాకర్షణ శక్తి యొక్క నిర్బంధములు లేకుండా, జీవితం కొనసాగడం అసాధ్యమవుతుంది. ఒక విధంగా చూస్తే, గురుత్వాకర్షణ శక్తి మన స్వాతంత్ర్యమును పరిమితం చేస్తుంది, కాని అది లేకుండా మనము మ

పనులను చేసికొనలేము. ఇళ్ల పైకప్పుల మీద తేలియాడుతూ, క్రిందికి రాచలేకోవడం ఎలా ఉంటుందో ఒకసారి ఊహించుకొనండి. పక్షులు మరియు గాలివిమానములు ఆకాశంలో ఎగురుతున్నాయి, కాని అవి నేల మీదికి రావలనుకున్నప్పుడు, గురుత్వాకర్షణ శక్తి వాటిని నిరోధిస్తుంది. అదే విధంగా, నైతిక పరిధిలో నిర్బంధములేని స్వాతంత్ర్యం ఉన్నట్లయితే, మనుష్యులకు జీవితంలో దిశానిర్దేశనం లేదనట్టే. తప్పేదో ఒప్పేదో, వారికైతేనేమి ఇతరులకైతేనేమి, రెండూ ఒకటే అవుతాయి, వాటికి అర్థముండదు. ప్రజలు తమకిష్టమైనది చెప్పడానికి స్వాతంత్ర్యమున్నందు వలన నీకు ఏ ఒక్కరు కూడ సత్యము చెప్పడంలేదని నీవు ఏ ఒక్కరినైనా నమ్మకుండు పరిస్థితిలో నీవుంటే అదెలా ఉంటుందో ఒక సారి ఊహించుకొనండి. దొంగతనం చేయడంలో తప్పేమీ లేనందువలన నీవు మీ ఇంటిలోని ప్రతి వస్తువుపై అను నిత్యమూ దృష్టి నిలుపుతూ నిరంతరం కనిపెట్టుకొని ఉండాల్సివుంటే, అదెలా ఉంటుందో ఒకసారి ఆలోచించండి.

క్రైస్తవులు స్వతంత్రులై యున్నారు, కాని వారు తమ స్వాతంత్ర్యమును దేవుడు విధించిన నిర్బంధముల పరిధిలో అభ్యసిస్తారు. గనుక సంఘములను బెదరిస్తున్నారని పేతురు ఘర్షణ పడుచుండిన అబద్ధ బోధకులు, అపొస్తలులు మాట ఇచ్చిన దాని కంటె యింకా ఎక్కువ స్వాతంత్ర్యమును వాగ్దానం చేయడం ద్వారా కొందరు క్రైస్తవుల ఆలోచనలను చెరపట్టేసారు. అబద్ధ బోధకులు స్వాతంత్ర్యమును ఇత్తుమని వాగ్దానం చేసినప్పటికిని, "తానే భ్రష్టత్వమునకు దాసులై యుండిరని" పేతురు చెప్పుచున్నాడు. అటుతరువాత పేతురు ఒక సార్వజనీన సత్యమును చేర్చుతున్నాడు, "ఒకడు దేనివలన జయింపబడునో దానికి దాసుడగును గదా" (2 పేతురు 2:19). ఇదే విధమైన విషయాన్ని పౌలు కూడ చెప్పాడు, "లోబడుటకు దేనికి మిమ్మును మీరు దాసులుగా అప్పగించుకొందురో, అది చావునిమిత్తముగా పాపమునకేగాని, నీతి నిమిత్తముగా విధేయతకేగాని దేనికి మీరు లోబడుదురో దానికే దాసులగుదురని మీరెరుగరా?" (రోమీయులకు 6:16). బహుశా పాపము వలన కలుగు అతి గొప్ప అపాయము గుర్తింపబడకుండా పోతుంది. కొన్ని పర్యాయములు ఒకడు తన పాపమును త్యజించడానికి సిద్ధాంగా ఉన్నప్పుడు, అట్టి పాపము వాని విషయంలో అంతం కానిదై యుంటుంది. "యుద్ధ సమయంలో ఏ ఒక్కనికైనను విడుదల అనుమతింపబడదు, అలాగే దుర్మార్గమును అభ్యసించువారికి అది విడుదల కలుగునీయదు" అని ఒక ప్రాచీన జ్ఞాని సెలవిచ్చాడు (ప్రసంగి 8:8; NIV)

**ఈ లోక మాలిన్యములు (2:20–22)**

ఎప్పుడైనా రచింపబడి అత్యంత ప్రభావశాలియై యున్న సాహిత్యమును పదునాలుగవ శతాబ్దము తొలి రోజుల్లో ఇటలీ దేశంలో నివసించిన డాంటె (Dante) సమకూర్చాడు. The Divine Comedy, ప్రఖ్యాతిగాంచిన అతని పనైయున్నది. అందులో అతడు పరలోకము, ప్రాయశ్చిత్త స్థలము, మరియు నరకము సందర్శనము నిమిత్తము వెళ్లిన పర్యాటక పయనములో తనను తానే చిత్రీకరించుకున్నాడు. నరకమును సందర్శించిన పయనం "The Inferno" అని పిలువబడినంది. నరకములోనికి ప్రవేశమును అనుమతించు ద్వారముల గూర్చిన Dante దర్శనములోని మాటలు ఇలా ఉన్నాయి.

నేను శ్రమ పట్టణం లోనికి ప్రవేశించడానికి ద్వారమునై యున్నాను.
నేను విడిచిపెట్టబడిన ప్రజల దిశగా దారి తీయు ద్వారమునై యున్నాను.
నేను నిత్య దుఃఖమునకు ప్రజల దిశగా దారి తీయు ద్వారమునై యున్నాను.
పవిత్రమైన న్యాయము నా భవననిర్మాణ శాస్త్ర నిపుణుని మనస్సును కదిలించింది,
నేను ఇచ్చోట దైవికమైన సర్వశక్తిమత్వము, ఆదిమమైన అనురాగం,
మరియు అంతిమ మేధావి చేత పెంచి పెద్దజేయుబడితిని.
కాలము కరుగజేయలేని మూలదార్థములు మార్తమే నా కంటె ముందు
సృజింపబడినవి,
గనుక నేను కాలమునకు ఆవల ఉన్నాను. ఇచ్చోట ప్రవేశించువారలారా
మీ నిరీక్షణను వదిలిపెట్టండి.[16]

క్షమింపబడని పాపము అనగా నిత్య మరణము, రానైయున్న లోకంలో దేవుని నుంచి వేరైయుండుట, అని అర్థమిస్తుందనే విషయాన్ని దేవుడు స్పష్టం చేసాడు. ఈ జీవితంలో పాపము దాని పర్యవసానములను కలిగియుంటుదనే విషయాన్ని మనము పట్టించుకొనకుండా ఉండవచ్చు. పాపము వలన కలుగు శిక్షలోని కొంత భాగము మనము జీవిస్తున్న లోకంలో అనుభవిస్తాము. అపొస్తలుడైన పేతురు మనము 2 పేతురు 2:20–22లో ఇచ్చిన సందేశము ఇదే. తన పాఠకులు ఈ క్రింది సత్యములను తెలుసుకొనవలెనని ఆయన ఆశించాడు:

(1) *ఇంద్రియ సుఖాసక్త విషయక మరియు స్వప్రయోజనమునకు పనికివచ్చు జీవితము జీవించువాడు శ్రమ మరియు మరణమునకు దారి తీయు బాటను ఎంపికచేసికొనినవాడగును.* పేతురు మాటలను ఈ పత్రిక మొత్తమంతటి సందర్భములో దృష్టించినట్లయితే, వాటిని గ్రహించడానికి అది మనకు సహాయకరంగా ఉంటుంది. అబద్ధ బోధకులు పేతురు సంబోధించుచుండిన సంఘములను ముట్టడించారు. వారు బోధించినదేమిటో అపొస్తలుడు సవివరంగా సెలవియ్యలేదు, కాని మనము కొన్ని వివరాలను సేకరింపవచ్చు: (ఎ) పేతురును వ్యతిరేకించుచుండినవారు ప్రత్యేక జ్ఞానము కలిగియుండిరని సాధికారంతో చెప్పుకొనుచుండిరి. వారు అపొస్తలుల కంటె ఎక్కువగా ఎరిగియుండిరని వారనుకున్నారు. వారి జ్ఞానమే దేవుని యొద్దకు నడిపించు మార్గమై యున్నదని వారు చెప్పుచుండిరి. (బి) దేవదూతలు మరియు ఆత్మసంబంధమైన శక్తులు వారి పక్షమున ఉన్నవని వారు సాధికారంతో చెప్పుచుండిరి. పేతురు మరియు యూదా వారి తీర్పు దినము వచ్చునంత వరకు వారు వేచియుండునట్లు దేవుడు పాపము చేసిన దేవదూతలను చీకటిగల బిలములోనికి పంపిన దేవదూతల గూర్చి పేర్కొన్నారు. (సి) క్రీస్తు రెండవ రాకడను వారు "ఆత్మసంబంధమైనదానిగా" చేయవలెనని ఆశించారు. అది పొంతనలేని విషయమై యున్నదని వారు బోధించారు. ఒకడు దేవుని యొద్దకు వచ్చాడంటే, ప్రభువు వాని యొద్దకు తిరిగి వచ్చినట్లే అనే విషయాన్ని వారు సాధికారంతో చెప్పుకొనియుండవచ్చు. "అంత్య దినములలో అపహాసకులు అపహసించుచు వచ్చి, 'ఆయన రాకడను గూర్చిన వాగ్దానమేమాయెను? పితరులు నిద్రించినది మొదలుకొని, సమస్తమును సృష్టి ఆరంభమున నున్నట్టే నిలిచి యున్నదే' అని చెప్పుదురు" అని పేతురు రచించాడు (2 పేతురు 3:3, 4).

ఈ బోధలన్నీ బాధాకరమైనవై యున్నట్టుగా, సువార్త దాని ప్రధానాంశముగా కలిగియుండిన విషయం, అబద్ధ బోధకుల ప్రవర్తనయై యుండిందనే విషయాన్ని పేతురు అర్థం చేసుకున్నాడు. పేతురు భాష కొంచెం బలంగానే ఉండింది: “వ్యభిచారిణిని చూచి ఆశించుచు, పాపము మానలేని కన్నులు గలవారును, అస్థిరులైనవారి మనస్సులను మరులుకొల్పుచు, లోభిత్వమందు సాధకము చేయబడిన హృదయముగలవారును, శాపగ్రస్తులునై యుండిరి” (2 పేతురు 2:14).

అబద్ధ బోధకులు స్వాతంత్ర్యమును వాగ్దానము చేసినప్పటికిని, వారు సమర్థించిన జీవితము యొక్క ఫలితము బానిసత్వము మరియు మరణమని పేతురు తన పాఠకులకు తెలియజెప్పాడు. “తామే భ్రష్టత్వమునకు దాసులై యుండియు, అట్టివారికి స్వాతంత్ర్యము ఇత్తుమని చెప్పుదురు. ఒకడు దేనివలన జయింపబడునో దానికి దాసుడగును గదా” (2 పేతురు 2:19). ఇదే విధమైన మాటలు యేసు పలికాడు: “పాపము చేయు ప్రతివాడును పాపమునకు దాసుడని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను” (యోహాను 8:34). ఇదే సత్యమును పౌలు ఈ క్రింది మాటల్లో వర్ణింతాడు: “లోబడుటకు దేనికి మిమ్మును మీరు దాసులుగా అప్పగించుకొందురో, అది చావునిమిత్తముగా పాపమునకే గాని, నీతి నిమిత్తముగా విధేయతకే గాని, దేనికి మీరు లోబడుదురో, దానికే దాసులగుదురని మీరెరుగరా?” (రోమీయులకు 6:16).

ఆవశ్యకమైన కొన్ని స్వాతంత్ర్యములు ఇతర స్వాతంత్ర్యములను నిర్బంధిస్తాయి. అవతలి వ్యక్తికి సొంతమైయున్న వస్తువును తాను తీసికొనడానికి, తస్కరుడై యుండటానికి, స్వాతంత్ర్యము కలిగియుండాలని ఆశించినట్లయితే, వాడు నిజాయితీగా ఉండుటకు, స్వయం ప్రతిపత్తిగలవాడై యుండుటకు స్వతంత్రుడు కాడు. ఒక వ్యక్తి వివాహేతర లైంగిక సంభోగ సంబంధములు కలిగియుండుటకు స్వతంత్రుడై/స్వతంత్రురాలై యున్నట్లయితే, తన భర్తతో/భార్యతో నమ్మదగిన, అనురాగసహితమైన సంబంధముగలవారై యుండుటకు అతడు/ఆమె స్వతంత్రుడై/స్వతంత్రురాలై యుండడు/యుండదు. దేవుని యెడల అవిధేయులై యుండుట క్రైస్తవ జీవిత నిర్బంధముల కంటె ఎంతో ఎక్కువ భారమైనది, సాధికారాపేక్షతో అభ్యర్థించునది, ఒకని స్వాతంత్ర్యమును పరిమితం చేయునదై యుండునని పేతురు నొక్కివక్కాణించినప్పుడు ఆయన సామాన్యమైన అనుభవాలను పరిగణలోనికి తీసుకున్నాడు. దేవుని ఆజ్ఞలు క్రైస్తవులు వహించు భారమునలు కావు. అవి వారి అడుగులను పైకెత్తు స్ప్రింగులై యున్నవి, వాటికి జీవమునిచ్చు మార్గనిర్దేశకములై యున్నవి. యోహాను భక్తుడు ఈ విషయాన్ని ఇలా చెప్పుచున్నాడు: “మనము దేవుని ప్రేమించుచు ఆయన ఆజ్ఞలను నెరవేర్చువారమైతిమా దేవుని పిల్లలను ప్రేమించుచున్నామని దానివలననే యెరుగుదుము. మనమాయన ఆజ్ఞలను గైకొనుటయే దవుని ప్రేమించుట; ఆయన ఆజ్ఞలు భారమైనవి కావు” (1 యోహాను 5:2, 3).

(2) *దేవుడులేని జీవితం పైకి మరియు క్రిందికి నొక్కుచు ఎలక్ట్రిక్ బుగ్గను ఇష్టము వచ్చినప్పుడెల్లా వెలిగించడానికి లేదా ఆర్పివేయడానికి ఉపయోగించే స్విచ్ (toggle switch) వంటిది కాదు.* వారు పాపము చేసిన ప్రతిసారి ప్రాచీన కాలపు పవిత్రతతో దేవుని వైపు మళ్లవచ్చునని మనుష్యులు కొన్ని పర్యాయములు మాటలాడుచుందురు. అయితే విషయం ఇలా పనిచేయదు. ఒకడు దేవునిని విడిచిపెట్టి ఆయన నుంచి దూరంగా వెళ్లుచుండు

ప్రతిసారి, వాడు తన కోసమే ఏదో ఒకటి చేసికొనుచుండునని పేతురు సాధికారంతో ప్రకటించాడు. ఒకడు పాపము చేయు ప్రతిసారి, వాడు దాని చెడు ప్రభావములకు నీ ప్రాణం విసికిపోయిన వాడయ్యాడని అర్థం. తిరుగుబాటు చేసిన ప్రతిసారి పాపియైనవాడు అంతకంతకు తగ్గిపోవుచుండు ఆకర్షణతో తనను తాను త్యజించుకుంటాడు. దేవుని యొద్దకు తిరిగి రావడం కష్టతరమవుతుంది. దేవుని ఎరిగి యుండియు లోకము వెంటబడి వెళ్లుచుండు ఏ ఒక్కడైనను దేవుని యొద్దకు వాడు తొలి సారి వచ్చిన విధంగా రాజాలడు.

ఒకడు పాపమునకు తావిచ్చు ప్రతిసారి పాపము యొక్క పట్టు వానిపై గట్టిబడుతుంది. ఒకడు దేవునిని విడిచిపెట్టి లోకము వైపు మళ్లునప్పుడు, వాని కడవరి స్థితి వాడు మొదట నమ్మకముంచినప్పటి స్థితి కంటె మరి ఘోరమైనదగునని పేతురు చెప్పుచున్నాడు.

> వారు ప్రభువును రక్షకుడునైన యేసుక్రీస్తు విషయమైన అనుభవజ్ఞానముచేత ఈ లోకమాల్యిములను తిప్పించుకొనిన తరువాత మరల వాటిలో చిక్కుబడి వాటి చేత జయింపబడిన యెడల, వారి కడవరి స్థితి మొదటి స్థితి కంటె మరి చెడ్డదగును. వారు నీతిమార్గమును అనుభవపూర్వకముగా తెలిసికొని, తమకు అప్పగింపబడిన పరిశుద్ధమైన ఆజ్ఞ నుండి తొలగిపోవుట కంటె ఆ మార్గము అనుభవపూర్వకముగా తెలియక యుండుటయే వారికి మేలు (2 పేతురు 2:20, 21).

ఇదొక భయభీతిని పుట్టించు ఆలోచనయై యున్నది.

ఒకడు ఒక దూది బంతిని తీసికొని దానిని ఒక కొక్కెము మీదుగా తీసికొని వెళ్లినట్లయితే, మొదటిసారి కొన్ని పోగులు మిగిలిపోతాయి. ఇలా చేసిన ప్రతిసారి, యింకా కొన్ని మిగిలిపోతాయి, చివరకు దూది బంతి మొత్తం దానికే చిక్కుకొనిపోతుంది. పాపము కూడా దాని పని ఇలాగే చేస్తుంది. పాపము చేయబడిన ప్రతిసారి, మనకు కొంత ఎక్కువగానే భయం కలుగుతుంది, మంచితనము యెడల గల సున్నితత్వము కొంచెము తగ్గిపోతుంది. మంచితనము మరియు దేవుడనగా ఏమిటో, ఎవరో అనే విషయాన్ని మనమిక గుర్తించలేని పరిస్థితి ఏర్పడినప్పుడు లేదా శ్రద్ధ వహించలేనప్పుడు మారుమనస్సు నొంది దేవుని వైపు మళ్లుట కష్టతరమవుతుంది. NIVలో, ప్రసంగి 8:8లో ఇలా వ్రాయబడి యున్నది: “యుద్ధ సమయంలో ఏ ఒక్కనికైనను విడుదల అనుమతింపబడదు, అలాగే దుర్మార్గమును అభ్యసించువారికి అది విడుదల కలుగనీయదు.”

ఒకడు పాపముతో సరసాలాడినప్పుడు, ఏదో ఒక రోజున దేవుని యొద్దకు ఎప్పుడైనా మరలవచ్చునని అనుకుంటూ, రాను రాను పాపము వాని మీద ఎటువంటి ప్రభావం చూపనున్నదో వాడు అంచనాకట్టలేదు. శరీరేచ్ఛలను సంతృప్తిపర్చుకుంటూ జీవించబడెను జీవితము దేవుని యొద్దకు మరలి రావలెనను మనస్సే రాని పరిస్థితికి దారితీస్తుంది. “మనము సత్యమునుగూర్చి అనుభవజ్ఞానము పొందిన తరువాత బుద్ధిపూర్వకముగా పాపము చేసిన యెడల, పాపములకు బలి యికను ఉండదని” రచించినప్పుడు హెబ్రీ పత్రిక రచయిత మనస్సులోని ఆలోచనల అర్థం ఇదే అయియుండవచ్చు (హెబ్రీయులకు 10:26).

(3) *ఇంద్రియ లోలత మరియు లోభిత్వంతో కూడిన ప్రాపంచిక జీవితములకు ఈ లోకంలోను మరియు రానైయున్న లోకంలోను మూల్యము చెల్లింపవలసి వచ్చును.* ప్రభువు తన ప్రజల నుంచి ఆశించు ఏ పరాధీనత కంటెను ఎంతో ఎక్కువగా బలవంతంగా రాబట్టునది

ఈ జీవితంలోను మరియు నిత్యత్వములోను పాపము యెడల బానిసత్వం, పరాధీనత ఒకటున్నది. శిష్యత్వమునకు సంబంధించిన పిలుపును గూర్చి బైబిలు తెలియజెప్పు వివరము ఎంతో ఉన్నది. నజరేతువాడైన యేసు నామము ధరించుట మామూలు విషయం కాదు. క్రైస్తవుడై యుండుట అనగా మన శరీరములను సజీవ యాగముగా సమర్పించుకొనుటయే అని పౌలు సెలవిస్తున్నాడు (రోమీయులకు 12:1).

ప్రభువిచ్చిన ఆజ్ఞలను గైకొనుట క్రైస్తవునికి ప్రాముఖ్యమైన విషయమై యున్నది. అవసరములో నున్న పొరుగువారిని ఆదుకొనుట, మంచి తలిదండ్రులై యుండుట, దేవుని ప్రజల సమూహమును, క్రీస్తు సంఘమును ప్రోత్సహించుట, మొ॥ ఈ ఆజ్ఞలలో కలిసియున్నవి. నీతి విలువల నియమావళిని అనుసరించుట కూడ ఇందులో ఒక భాగమే. అబద్ధమాడుట దొంగతనము చేయుట, లైంగిక దుర్నీతి, వంచించుట, లోకము అభ్యసించు ఇటువంటివి యింకా ఎన్నో విషయాలు సరైనవి కావు. క్రైస్తవుడగుట యనగా క్రీస్తు భారములో పాలుపంచుకొనుటయే. భక్తిహీనులు బోధకున్ని ద్వేషించినట్లయితే, సహజంగానే వారు ఆయన శిష్యులను సహితం ద్వేషిస్తారు. క్రీస్తును అనుసరించుట అనగా సత్యమునకు, సరైన విషయాలకు స్థిరమైన ప్రతినిధిగా నిలబడుచు, నీతిని ద్వేషించువారు శత్రువులగుటయే. క్రైస్తవుడై యుండుట బారముతో కూడినదై యున్నది.

క్రైస్తవుడై యుండుటకు చెల్లించాల్సిన మూల్యమును ముందుగానే లెక్క చూచుకొనవలెనని యేసు స్వాధికారాపేక్షతో కోరినప్పుడు, ఆయన మరొక విషయం కూడ సెలవిచ్చాడు. ఆయన, “నా కాడి సుళువుగాను నా భారము తేలికగాను ఉన్నది” అని చెప్పాడు. మనము, జీవులమై యున్నామను వాస్తవమునుబట్టి, మనమందరము ఏదో ఒక జీవన విధానమును అవలంబించాలి. పాపము మోపు భారములతో పోల్చి చూస్తే, ఆయన కాడి సుళువైనది మరియు ఆయన భారము తేలికయైనదని యేసు సెలవిచ్చాడు (మత్తయి 11:29).

*ముగింపు.* పాపమునకు గల శిక్ష అంతా కూడ రానైయున్న లోకము కొరకు ఆరక్షితము చేయబడలేదనేది పేతురు సందేశమై యున్నది. ఈ జీవితమే వారికి తాలినంత నరకమై యున్నదని నాకు తెలియజెప్పినవారిని నేను చాలా మందిని చూసాను మరియు చాలా మందితో ముచ్చటించాను. వారు జీవించిన వివిధములైన జీవిత విదానములు భయంకరమైన పరిణామములకు దారితీసాయి. అట్లయినప్పటికిని, దీనంతటితో కూడ, చేసిన పాపమునుబట్టి అనుభవించాల్సిన శిక్ష యింకా ఎక్కువే. తీర్పు ఒకటున్నది, దాని పర్యవసానములు చిరకాలముండును.

---

సూచనలు

[1]Lucian *The Passing of Peregrinus* 11-15. [2]పరోకారిత విషయాల పంపకంలో, ఉదారత మాత్రమే పరిగణింపబడాల్సిన ఒక విషయమై యుండకపోవచ్చు. కొన్ని సందర్భములో డబ్బు విచక్షణలేకుండా పంపకము చేయబడుట వలన నిశ్చయాత్మకమైన హాని కలుగవచ్చు. ఇంకా, క్రైస్తవులు ఆస్తిపాస్తలకు గృహనిర్వాహకులై యున్నారు. గనుక వాటిని వివేకంతో ఉపయోగించకొనవలెనను విధాయకమైన ఆదేశములు గలవారై యున్నారు. [3]గ్రీకులో అక్షరాల, “నాశనకరమైన సంప్రదాయ విరుద్ధ సిద్ధాంతములు” అని అర్థమిచ్చునట్లు వ్రాయబడి యున్నది. [4]*Śatan* అనే హెబ్రీ పదము “నిందమోపువాడు” లేక “అపవాది” లేక “విరోధి” అని అర్థమిచ్చుచున్నది. *Diabolos* అనే గ్రీకు పదము “కొండెములు చెప్పువాడు” అని అర్థమిచ్చుచున్నది, ఇది హెబ్రీ పదమునకు దాదాపుగా దగ్గర దగ్గరగా నున్నది. క్రొత్తనిబంధనలో KJV

మరియు ఇటీవలి అనువాదములు దీనిని ఉత్పత్తివిషయకమైన దానిగా ఎంచుచు ఆంగ్లములోని చిన్న అక్షరములలో “devil” అని అనువదించుచున్నవి, అయితే “Satan” అనేది దుష్టుని సరైన నామమని ఎంచుచు దాని ఆంగ్ల వర్ణమాలలో “ఎస్” ను పెద్ద అక్షరముతో వ్రాయుచున్నారు. [5]Richard J. Bauckham, *Jude, 2 Peter,* Word Biblical Commentary, vol. 50 (Waco, Tex.: Word Books, 1983), 250. [6]Josephus *Antiquities* 1.11.4. [7]Strabo *Geography* 16.2.44. [8]*A fortiori* అనే పదము ఇటువంటి వాదమునకు సాంకేతిక పదమై యున్నది, “యింకా గొప్ప హేతువు నిమిత్తము” అని అర్థమిచ్చుచున్నది. [9]పేతురు ప్రకటనలో గల ఉద్ఘాటనను చక్కగా అర్థంచేసుకొననప్పటికిని, NIV మరియు NRSV అనువాదములు NASB, అనుసరించు ఇదే వాచనమును అనుసరిస్తున్నాయి. REB అనువాదం ఉత్తమంగా ఉన్నది: “వారు కలిగించిన గాయమునుబట్టి వారు గాయమును అనుభవించుట,” మూలగ్రంథ పాఠము యొక్క రుజువు నిత్తము, J. N. D. Kelly, *A Commentary on the Epistles of Peter and of Jude,* Black’s New Testament Commentaries (London: Adam & Charles Black, 1969), 339. చూడుము. [10]Josephus *Antiquities* 1.2.2.

[11]Philo *Life of Moses* 1.283. [12]Josephus *Wars* 6.5.3. [13]అదనపు సమాచారము కొరకు ఆశించువారు Edwin M. Yamauchi, *Pre-Christian Gnosticism: A Survey of the Proposed Evidence* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1973); Simone Pétrement, *A Separate God: The Origins and Teachings of Gnosticism,* trans. Carol Harrison (San Francisco: Harper San Francisco, 1984); Kurt Rudolph, *Gnosis: The Nature & History of Gnosticism,* trans. P. W. Coxon and K. H. Kuhn, ed. Robert McLachlan Wilson (San Francisco: Harper & Row, Publishers, 1987). సంప్రదించవచ్చు. [14] The Nag Hammadiలో 1940 ఐగుత్తులో లబించిన జ్ఞానతత్వవాదుల రచనలు ఉన్నాయి. See the discussion in John Painter, *Just James: The Brother of Jesus in History and Tradition* (Minneapolis: Fortress, 1999), 159–81 లోని చర్చను చూడుము. [15]Quoted by James L. Garlow and Peter Jones, *Cracking Da Vinci’s Code* (Colorado Springs: Victor, 2004), 38. [16]Dante *The Divine Comedy: Inferno* 3.